


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 07-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 259 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## కౌలు రైతులకూ రైతు భరోసా

### అవసరమైతే చట్టసవరణ చేయాలి

### వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి

అమరావతి: ఏపీలో కౌలు రైతులకూ రైతు భరోసా పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే చట్టసవరణ చేపట్టాలని నిర్ణయించినట్లు వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి తెలిపారు. వ్యవసాయ మిషన్ అధికారులతో సీఎం జగన్ శనివారం సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు

తరువాయి 2లో..

## భారత్‌ను బలోపేతం చేద్దాం

### జోరుగా సభ్యత్వ నమోదు పూర్తిచేయండి

### దేశాభివృద్ధికి బడ్జెట్ ముఖ్యఅవసరం

### దీనిపై సవివరంగా మాట్లాడతా

### వారణాసిలో ప్రధాని మోదీ



లక్నో : తన సొంత నియోజకవర్గమైన వారణాసి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదును ప్రారంభించే కొన్ని గంటల ముందు ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు. ఉదయం 11:30 గంటలకు వారణాసిలో జరిగే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తరువాయి 2లో..

## గిరిజనాభ్యున్నతికే అల్లూరి పోరాటం

- యువతకు అల్లూరి చరిత్ర ఒక స్ఫూర్తి కావాలి
- నీతివంతమైన పాలనే ప్రభుత్వ ధ్యేయం
- అల్లూరి పార్కు అభివృద్ధికి 50 లక్షలు మంజూరు
- అల్లూరి సమాధులకు ఘన నివాళి
- పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



నర్సీపట్నం: అల్లూరి పార్కు అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రకటించారు. శనివారం కేడిపేట గ్రామంలో గ్రామంలో ఉన్న రామాలయం వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలతో నివాళ్లు అర్పించిన అనంతరం వందలాది మంది విద్యార్థులు, మహిళలతో ర్యాలీగా గ్రామం నుండి అల్లూరి పార్కు వరకు నడిచారు. అనంతరం అల్లూరి, గంటందొర సమాధులకు పూలమాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేడిపేట అల్లూరి సీతారామరాజు సమాధి ప్రాంతాల అభివృద్ధికి రూ.50లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అల్లూరి నడియాడిన ప్రాంతాలను టూరిజం సర్క్యూట్‌లోకి చేర్చి అభివృద్ధి చేస్తామన్నారు. ఏ గిరిజనుల అభ్యున్నతి కోసం అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర పోరాటం చేశారో ఆ

తరువాయి 2లో..





## చట్ట సవరణ ఆర్డినెన్స్‌తో విజయసాయిరెడ్డికి ఊరట

### ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవి.. లాభదాయక పదవి కాదు

అమరావతి: ప్రజాప్రతినిధుల అనర్హత చట్ట సవరణపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవి.. లాభదాయక పదవుల పరిధిలోకి రాదని ఆర్డినెన్స్‌లో పేర్కొంది. దీంతో ఆయనకు వేటు గండం తప్పింది. గత నెలలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా విజయసాయిరెడ్డిని నియమించారు. లాభదాయక పదవుల పరిధిలోకి వస్తుందని రెండు రోజుల క్రితం ఆయన నియామకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు చట్ట సవరణ ఆర్డినెన్స్‌తో విజయసాయిరెడ్డికి లైన్ క్లియరైంది.

## కిశోర బాలబాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం, జూలై 6 8 కి శోర బాలల ఆరోగ్యము, ఆహారము, విద్య, తదితర అన్ని విషయాలలోను శ్రద్ధ వహించి వారి శారీరక మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ సూచించారు. శనివారం ఉదయం కలెక్టరు కిశోర బాలబాలికల సంపూర్ణ ఎదుగుదలపై యునిసెఫ్ వారి చే నిర్వహింపబడిన జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడు ఆరు సంవత్సరంలలోపు పిల్లలు అందరిని అంగన్ వాడీల కేంద్రాల పంపాలని, వారికి పోషకాహారము అందించి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలు, ఆడ పిల్లలు అభివృద్ధి మరియు సంరక్షణ పై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారని తెలిపారు. సాంఘిక మరియు జెండర్ డిస్క్రిమినేషన్ కు వారు గురి కారాదన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. కామారదశలో పిల్లలు ఎదుర్కొనే సమస్యల పట్ల వారికి అవగాహన కలిగించి దైర్యం చెప్పాలన్నారు. పాఠశాల డ్రాపవుట్స్ ను పాఠశాలలకు రప్పించుటకు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలను 10వ తరగతి తర్వాత ఇళ్లలో పనికి ఉపయోగించడం తరుచుగా కనపడుతుందని వారిని తదుపరి చదువులకు ప్రోత్సహించాలన్నారు. పిల్లల అభిరుచులను దృష్టిలో ఉంచుకొని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని సమాజానికి ప్రతి ఒక్కరు ఆవసరమే నని తెలిపారు. సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు ప్రోత్సాహకాలందించాలన్నారు. కిశోర బాలబాలికల సమస్యలు, అభివృద్ధి విషయాలపై స్వయం సహాయక సంఘాలు, విలేజ్ ఆర్గనైజేషన్స్, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల లో చర్చించాలని,

తరువాయి 2లో..

## మౌలికరంగానికి పెద్దపీట సరైన నిర్ణయం

### సీనియర్ భాజపా నాయకుడు అరుణ్ జైట్లీ



దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో మౌలిక రంగానికి పెద్దపీట వేయడం సరైన నిర్ణయం అని ఆమె కంటే ముందు ఆ శాఖ బాధ్యతలు నిర్వర్తించిన సీనియర్ భాజపా నాయకుడు అరుణ్ జైట్లీ అభిప్రాయపడ్డారు. ప్రతి గ్రామానికి రోడ్డు మార్గం లక్ష్యాన్ని త్వరలో చేరుకోబోతుండడమే అందుకు నిదర్శనమన్నారు. అలాగే జాతీయ రహదారుల నిర్మాణం సైతం గతంతో పోలిస్తే చాలా వేగంగా కొనసాగుతుందన్నారు. ఇలాంటి చర్యల ద్వారా ఉద్యోగ సృష్టి, పెట్టుబడులు ఊపందుకుంటాయన్నారు. రియల్ ఎస్టేట్ రంగం సైతం గణనీయ వృద్ధి సాధిస్తుందన్నారు. ఇలాంటి సానుకూల నిర్ణయాలు భారత్ వేగంగా అభివృద్ధి

తరువాయి 2లో..

## బాబు జగ్జీవన్ రాంకు నివాళి : సీఎం జగన్



అమరావతి : బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంప్ ఆఫీస్‌లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, వైవి. సుబ్బారెడ్డి, చీఫ్ విప్ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ఆయిల్ ట్యాంకర్ ఢీ : సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం

భీమునిపట్నం : భీమిలి మండలం తాళ్లవలస పంచాయితీ వలం దపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాధం లో విజయనగరం జిల్లా రాజపురం గ్రామం కు చెందిన దాట్ల రోహిత్ వర్మ (28) అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దుర్మణం చెందాడు,అలాగే ధర్మపురి రింగ్ రోడ్డు కు చెందిన బిఎస్‌సి విద్యార్థిని దీపికా శర్మ (23) స్వల్ప గాయాలతో బయట పడింది ఫ్యా మలి ఫ్రెండ్స్ వర్మ దీపికా శర్మ ఇద్దరూ శుక్రవారం మధ్యాహ్నం మధుర వాడ దిమార్ట్ లో దుస్తులు కొనుకోడానికి బుల్లేట్ పై బయలు దేరారు వలందపేట వద్ద హై వే నుంచి సబ్‌వేకి దిగే సమయంలో అక్కడ పేరుకు పోయిన తారు వ్యర్థాలకు బులెట్ స్కిడ్ అయి పడిపోయింది దీనితో ఇద్దరూ తుల్లి పడిపోయారు అదే సమయంలో వెనక నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ వెనక భాగం రోహిత్ తల పై నుంచి వెళ్లడంతో తల నుజ్జయింధి దీపిక చేతికి గాయం కావడంతో సంగివలస ఎన్ఆర్ఐ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ఉన్నా ధరించకపోవడంతో తల పగిలిపోయిందని పోలీసులు భావిస్తున్నారు. భీమిలి ట్రాఫిక్ ఎస్ ఐ ఎస్ రామా రావు సంఘ టన కి చేరుకొని ట్రాఫిక్ అంత రాయం కలుగకుండా క్రమబద్ధీకరించారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ ను మద్దిల పాలెం వద్ద పట్టుకున్నామని ఎస్ఐ ఎస్.రామారావు తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత వాహనం ఆగ కుండా వెళ్లి పోతుం డటంతో వెనుక నుంచి కారు వేంబడించి మద్దిలపాలెం వద్ద పట్టు కోగలిగారు దీంతో ట్యాంకర్ ను పోలీసులు పరిశీలించగా వెనుక టైర్ వద్ద రక్తం మరకలు వున్నట్టు గుర్తించి వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేయండి

-కమిషనర్
ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య కార్మికులు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో విధులను అంకితభావంతో నిర్వహించాలని కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ సూచించారు. కాటవీధి, రింగురోడ్డు, బాబామెట్ట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని కాలువ పూడిక తీత పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నియంత్రణకు అన్ని వార్డుల్లో పిచికారీ, ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.ప్రణీత, ఆయా వార్డు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం నాడు దర్శించుకున్నారు. వీరికి అలయ అధికారులు ఘన స్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహాయ కార్య నిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు. వీరి వెంట 72 వ వార్డు వైసీపీ నాయ కులు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

## సబ్బవరంలో ఘనంగా జూనోసిస్ దినోత్సవం



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక పశు వైద్యాలయంలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ఘనంగా జరిగింది. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశు సంవర్ధకశాఖ ఏడి శ్రీనువాసరావు పెంపుడు కుక్కులకు రెబిస్ వ్యాక్సిన్ టీకాలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల నుండి మనుష్యులకు సంక్రమించే వ్యాధులు, రెబిస్, బ్రుపిల్లోసిస్, మెదడువాపు, సాల్మోనెల్లోనస్, వాంతులు, విరోచనాలు, స్వైన్‌ఫ్లూ, బర్డ్‌ఫ్లూ తదితర వ్యాధులు అని తెలిపారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రతీ సంవత్సరం వేయించాలని అన్నారు. గొర్రెలు, మేకలు, కోడి మాంసం తాజాగా ఉన్నప్పుడే బాగా ఉడికించిన తరువాతే తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు

భీమునిపట్నం : ప్రపంచ జునోసేస్ డేను పురస్కరించు కొని శనివారం సుమారు రెండువందల పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశామని భీమిలి ప్రభుత్వ పసు వైద్యాధికారి రెడ్డి నీలయ్య తెలిపారు.

## నేడు డిఏఓ పరీక్షలు

విజయనగరం : జిల్లా కేంద్రంలో ఈనెల 7వ తేదీన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షలు రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఏ.పి.పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఈ పరీక్షలు ఉదయం10 గంట నుండి 12.30 గంటల వరకు జరుగుతాయన్నారు. గాజులరేగ సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అండ్‌మేనేజ్‌మెంట్ (సీతం), ఎస్.ఎస్.ఎస్.ఎస్. డిగ్రీ కాలేజీ (తోటపాలెం..నియర్ ఆర్టీసి కాంప్లెక్స్)లో పరీక్షలు జరుగుతాయన్నారు. రాత పరీక్ష ఉంటుందని, కేంద్రాలకి 9.30 గంటలకు హాజరుకావాలని తర్వాత అనుమతి ఉండదని స్పష్టచేశారు. ఒక్కో పీక్షా కేంద్రానికి ఇద్దరు తహసిల్దార్లు సమన్వయ అధికారులుగా నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గరలో జెరాక్స్ కేంద్రాలె మూసివేయాలన్నారు. కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని తెలిపారు. ఈ మేరకు జరిగి సమీక్షా సమావేశంలో ఏ.పి.పి.ఎస్.సి సెక్షన్ అధికారి జి.వసంతకుమార్, ఎన్ఎస్ఓ సిహెచ్ రాజీవ్, తదితర అధికారులు పాల్గొన్నారు. అభ్యర్ధులకు సందేహాలుంటే 94400 11427 నెంబరుకు కాల్ చేయవచ్చని తెలిపారు.



పెదగంట్యాడ ఎస్‌సి కాంప్లెక్స్ వద్ద
మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్‌రామ్ 43వ వర్ధంతి

## 1/70 చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని పాడేరు సబ్ కలెక్టర్‌కి

**వినతి పత్రం ఇస్తున్న ఆఖిల భారత ఉద్యోగుల సంఘం నాయకులు**



ఏజెన్సీ ప్రాంతంలో 1/70చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని పాడేరు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న కోడా సింహాద్రి

అనంతగిరి : పాడేరు సబ్ కలెక్టర్‌ని కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి జిల్లా ట్రెజరర్ బి. రామచంద్ర రాజు, హుకుంపేట మండలశాఖ అధ్యక్షుడు యం.వెంకటరమణ నాయుడు, కె.మత్య కొండబాబు ఉపధాన డిమాండ్లు 1) 1/70 చట్టం పగడ్బందీగా అమలుచేయాలి 2) ఏజెన్సీ ప్రాంతాల్లో వలసలను నివారించాలి 3)బినామీవ్యవస్థను ఆరికట్టాలి 4) బోనస్ కులధృవీకరణ పత్రాలను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

**జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో**

## 11వ వార్డు నూతన కమిటీ ఏర్పాటు



విశాఖపట్నం: జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 11వ వార్డు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీగా గౌ.అధ్యక్షులు కుమారి, అధ్యక్షులు చంద్రబాబు, సూరిబాబు, కమల, లక్ష్మి, మంగ, వర లక్ష్మి, వార్డు బాధ్యుడు ఎం.రాజు, జోన్ బాధుడ్యుడు జె.నాయుడు, యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, ఉపాధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## భారత్‌ను బలోపేతం చేద్దాం

బడ్జెట్‌పై సవివరంగా నా అభిప్రాయాలను తెలుపుతానని ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్లో తెలిపారు. అంతేకాకుండా బడ్జెట్ ఆధారంగా రానున్న రోజుల్లో దేశాన్ని ఎలా అభివృద్ధి చేస్తామో కూడా వివరిస్తానని అన్నారు. మరోవైపు పార్టీ సిద్ధాంత కర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ దేశవ్యాప్తంగా శనివారం నుంచి సభ్యత్వ నమోదును లాంఛనంగా ప్రారంభించనుంది.

వారణాసి నుంచి ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణ నుంచి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అయితే సభ్యత్వ నమోదుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని యూపీ నేతలు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన 11 మంది నిష్ణాతులు మోదీ సమక్షంలో బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. అంతేకాకుండా కొత్తగా పార్టీలో చేరే సభ్యుల కోసం నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేశామని, అలాగే ఓ హెల్ప్‌లైన్ సెంటర్‌ని కూడా ప్రారంభించనున్నారు. ఈ నెంబరును ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తామని నేతలు ప్రకటించారు. మరోవైపు రాజకీయంగా అత్యంత కీలకమైన యూపీ రాష్ట్రానికి అధినాయకత్వం కీలకమైన టార్గెట్ విధించింది. పార్టీలోకి 36 లక్షల కొత్త సభ్యులను చేర్పించాలని బీజేపీ అధిష్ఠానం స్థానిక నేతలను ఆదేశించింది.

## కౌలు రైతులకూ రైతు భరోసా

కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇక నుంచి ప్రతినెలా వ్యవసాయ మిషన్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. మిషన్ పరిధిలోనే రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. పెట్టుబడి రాయితీ, విత్తనాల లోటు లేకుండా ప్రణాళికలు చేపట్టాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పగలు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ కోసం 60 శాతం ఫీడర్లను ఆధునీకరిస్తామని, దీనికోసం రూ.1700 కోట్లు ఖర్చు చేస్తామని నాగిరెడ్డి చెప్పారు.

రైతు సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని సీఎంతో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు నాగిరెడ్డి తెలిపారు. నీటి సంఘాల ఎన్నికలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. గతంలో నామినేట్ చేసిన వ్యక్తులే కొనసాగుతున్నారని, అప్పట్లో ఎన్నికైన నీటి సంఘాలను ఇప్పటికే రద్దు చేశామని వివరించారు. భూ రికార్డుల సవరణ కూడా చేపట్టాల్సి ఉందని, విత్తనాల కొరత, నాణ్యత విషయంలోనూ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సీఎం కోరినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని సీఎం సూచించారని, వచ్చే సీజన్‌కు విత్తన సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించాలన్నారని మీడియాతో చెప్పారు. మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను రైతు దినోత్సవం రోజున అమలు చేస్తామన్నారు.

## గిరిజనాభ్యున్నతికే అల్లూరి పోరాటం

గిరిజనులకు మేలు చేయడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బాక్సైట్ తవ్వకాలను రద్దు చేశారని చెప్పారు. బాక్సైట్ తవ్వకాలను నిలిపివేయడం ద్వారా విశాఖ అడవులు సురక్షితంగా ఉంటాయని చెప్పారు. అడవులు ఉండటం ద్వారా జిల్లాకు తాగు, సాగునీటికి ఆధారమైన వరహా, తాండవ, శారదా, గోముఖి లాంటి నదులు ఎండిపోకుండా ఉంటాయని చెప్పారు. భావితరాలకు అల్లూరి సీతారామరాజు చరిత్ర ఒక స్ఫూర్తిగా ఉండేలా పర్యాటక శాఖ కృషి చేస్తుందని చెప్పారు. అల్లూరి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలన్నారు. నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డివి.సూర్యనారాయణ, ఆర్డీవో గోవిందరావు, డిఎల్‌పిఒ శిరీషా రాణి, వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, రాయపురెడ్డి నాగేశ్వరరావు, చిటికెల భాస్కర నాయుడు, సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, భారీ ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నీతివంతమైన పాలనే ప్రభుత్వ ధ్యేయం**

రాష్ట్రంలో నీతివంతమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో నీతివంతమైన పాలన జరుగుతుందని, ఎమ్మెల్యే, మంత్రులు ఎటువంటి తప్పులు చేయకుండా ప్రజలకు అవినీతి రహిత పాలన అందించడం కోసం ప్రయత్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. నవరత్నాలతో అమ్మఒడి పథకం వలన లక్షలాది మంది తల్లులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందన్నారు. ముఖ్యంగా దక్షణాధి రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో మొండి చేయి చూపించిందన్నారు. నవరత్నాల అమల్లో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. జిల్లాలోని మూడు పార్లమెంట్ నియోజకవర్గాలైన విశాఖపట్నం, అరకు, అనకాపల్లి ప్రాంతాలను జిల్లాలుగా ఏర్పాటు చేయడంతో పాటు ఒక జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, నాయకులు అంకంరెడ్డి జమీలు, తదితరులు ఉన్నారు.

## మౌలికరంగానికి పెద్దపీట సరైన నిర్ణయం

చెందేందుకు దోహదం చేస్తాయన్నారు. రైల్వేశాఖకు సైతం కేంద్రం బడ్జెట్‌లో అత్యంత ప్రాముఖ్యత కల్పించిందన్నారు. వేగవంతమైన రైళ్లు, ఆధునిక వసతులతో కూడిన బోగీలు, అదనపు రైల్వే భద్రతా చర్యలకు కృషి జరుగుతోంద్నారు. రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టు తరహాలో ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. నౌకాశ్రయాల సామర్థ్యాన్ని పెంచడం, నదీ జలాలపై రవాణాను పెంపొందించడం, విమానయాన రంగాన్ని సామాన్యునికి చేరువచేయడం లాంటి పలు నిర్ణయాత్మక విధానాలను బడ్జెట్‌లో స్థానం కల్పించారన్నారు. గృహ రుణాలపై వడ్డీ రాయితీలను పెంచి మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అలాగే పలు కీలక సంస్కరణలతో జీఎస్టీని మరింత సులభతరం చేసే ప్రతిపాదనలు పొందుపరిచారన్నారు. అంకుర సంస్థలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆటోమొబైల్ రంగానికి బడ్జెట్‌లో ప్రాముఖ్యత కల్పించారన్నారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గే అవకాశం ఉన్నందునే వాటిపై సుంకాలను కాస్త పెంచారన్నారు. తద్వారా వచ్చే ఆదాయాన్ని మౌలిక రంగానికి కేటాయించే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇలా బడ్జెట్‌లో అనేక రంగాలకు సంబంధించిన కేటాయింపులపై జైట్లీ తన అభిప్రాయాన్ని వరుస ట్వీట్ల ద్వారా తెలియజేశారు. నిన్న బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్‌కి జైట్లీ శుభాకాంక్షలు తెలిపిన విషయం తెలిసిందే.

## కిశోర బాలబాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలన్నారు. సోషల్, జెండర్, ఎకనామిక్ వల్నరబిలిటీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కిశోర బాలబాలికల విద్యకు అవసరమైన చోట్ల ఓ పెన్ స్కూళ్లు ప్రారంభించాలని, వివిధ శాఖల అనుసంధానంతో స్కిల్ ట్రైనింగ్ కేంద్రాలు ఏర్పాటు, వారి చదువు, సంరక్షణ కోసం డి ఆర్ డి ఎ, యుసిడి శాఖలతో కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరక్టరు విజయ,, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి, యునిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డా.మురళీకృష్ణ, ఎన్ జి ఓ ప్రతినిధులు మెహర్, రాము, ధర్మారావు, డి పి ఎం , పలువురు తహసిల్దారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉర్రుతలూగించిన వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ డాన్స్ ప్రిలిమ్స్





విశాఖపట్నం : విశాఖ కు సంబంధించి అతిపెద్ద స్కూల్ లెవెల్ పోటీలు ఐన వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ ప్రిలిమినరీ పోటీలు డాన్సు విభాగాలలో సోమారు 300 మంది విద్యార్థులు మెరికల్లా నృత్యం చేసి మురిపించారు. ద్వారకానగర్ నందు రిసాలి ఫిలిం అకాడమీ లో సోలో మరియు గ్రూప్ డాన్స్ పోటీలు ప్రిలిమ్స్ మధ్యాహ్నం నుండి ప్రారంభమయ్యాయి ,దీనికి న్యాయనిర్ణేతలుగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీ సునీల్ కుమార్ రెడ్డి, ఎఫ్.ఎం. బాబాయ్,మేఘ జాక్సన్, బిని,కొరియోగ్రాఫేర్స్ సంతోష్ మాస్టర్, మధు మాడం, మురళి గోవింద్ మాస్టర్లోవ్యవహరిం చారు.ప్రెసిడెంటిల్, కాకతీయ, నారాయణ ,ఢిల్లీ పబ్లిక్ స్కూలు తదితర పాఠశాలల నుండి మరియు స్టార్ డాన్స్,దంచింగ్ టాన్,అయిం ఫిట్నెస్,జోష్ లాంటి అకాడెమీల నుండి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ఫైనల్ విజేతలకు జులై 13 న గురజాడ కళాక్షేత్రం లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని ,కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మాత్యులు శ్రీ అవంతి శ్రీనివాసరావు గారు ముఖ్య అతిధిగా విచ్చేసి బహుమతులు అందిస్తారని వీ టీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు

## ఈ నెల 8న రైతు దినోత్సవం : జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం: ఈనెల 8వ తేదీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా వ్యాపితంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. వ్యవసాయం సాగుపై ఆధారపడిన రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందింది వారికి నైతిక మద్ధతు ఇవ్వాలని తద్వారా సుస్థిర వ్యవసాయానికి బాటలు వేయడమే రైతుదినోత్సవ లక్ష్యమని అన్నారు.శనివారం కలక్టరేట్‌లో వ్యవసాయ, వాటి అనుబంధ సంస్థల అధికార యంత్రాంగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా నియోజవర్గాలలో ఏదైనా ఇండోర్ ఆడిటోరియంలో, ఫంక్షన్‌హాల్, కమ్యూనిటీ హాల్స్‌లలో ఆయా నియోజకవర్గ ఎంఎల్ఏలను సంప్రదించి వేదిక నిర్ణయించాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. విత్తనశుద్ధి, వ్యవసాయ యంత్రాలు, మట్టినమూనాలు, క్రిమి సంహారక మందులు,తీసుకోవలసిన జాగ్రత్తలు, సంట రుణాలు, వినూత్న వ్యవసాయపద్ధతులు, ఈ స్టాల్స్‌లో ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయా ఆలు పంపిణీ చేయాలని, భూసార పరీక్ష కార్డులు, సూక్ష్మపోషకాలు, కౌలు రైతులకు ఎల్.ఇ.సి కార్డులు సిఓసి కార్డులు పంటభీమా పరిహారం తదితర సహాయాలన్నింటిని అందజేయాలన్నారు.

ఆయా నియోజకవర్గాల్లో పంటలో ఉత్తమ సాగులో ఉత్తమ రైతును ఎంపిక చేసి సత్కరించాలని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో పంటల సాగుపై మెళుకువలు నేర్పేవిధంగా చర్చా కార్యక్రమం ఉండాలన్నారు. ఈ దినోత్సవానికి నియోజకవర్గానికి లక్ష రూపాయలు నిధులు పంపిణీ చేస్తు న్నామని తెలిపారు. ఈ సమావేశంలో జె.సి.-2 సీతారామారావు, వ్యవసాయ సంయుక్త సంచాలకులు అప్పల స్వామి, డి.డి.ఎస్.బి.ఐ ఎస్.నంద్, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు నర్సింహులు, వ్యవసాయ అనుబంధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# విజయభాను

సంపాదకీయం

## వరదలు.. నీటికి కటకట

ఇటీవలి కాలంలోనే భారీ వరదలు ముంచెత్తిన చెన్నై నగరం ఇప్పుడు నీళ్ళు లేక కటకటలాడటం పాలకుల అసమర్థతకు ప్రత్యక్ష ఉదాహరణ. ఎండలు మండిపోతున్నాయి. రుతుపవనాలు ఆలస్యమై 200 రోజుల పాటు సుదీర్ఘమైన ఎండకాలం తట్టుకోలేక చెన్నై నగర ప్రజలు అల్లాడిపోతున్నారు. గతవారం వర్షపు జల్లులు పడినా నీటి బాధ నుంచి విముక్తి లేదు. నగరంలోని ఐటీ సంస్థలు నీళ్ళు లేక ఉద్యోగస్తులు తమ వెంట నీళ్ళు తెచ్చుకోవాలని లేదా ఇంటినుంచే పనిచేయాలని ఆదేశాలు జారీచేశాయి. ఒక్క చెన్నై నగరమే కాదు, తమిళనాడు అంతటా ఇదే గడ్డు పరిస్థితి. వానలు లేవు కనుక నీళ్ళు లేవని చెప్పదలుచుకుంటే ఇక ప్రభుత్వాల అవసరమే లేదు. చెన్నైకి నీటి కొరత కొత్తగా ఏర్పడిన పరిస్థితి కాదు. గత ఐదేండ్లుగా నీటి కొరత పెరుగుతూనే ఉన్నది. అయినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. చెన్నై నగరానికి వరదలు రావడానికి ఏ కారణా లు దోహదపడ్డాయో, అవే ఇప్పుడు నీటి కొరత ఏర్పడటానికి కూడా కారణం. నగర అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా సాగలేదు. ఇష్టారీతిన రియల్ఎస్టేట్ వ్యాపారం సాగింది. నీటి ప్రవాహాలను, జలాశయాలను గుర్తించి పరిరక్షించాలనే సోయి లేకపోవడం వల్ల ఏర్పడిన దుస్థితి ఇది. నీటి ప్రవాహాలకు అడ్డంగా కట్టడాలు వెలిశాయి. భారీ వర్షాలు పడితే వాటిని నిలువచేసే జలాశయా లు కబ్జా అయ్యాయి. ఇంకా మిగిలి ఉన్న జలాశయాలు కూడా నీటి ప్రవాహాలు లేక ఎండిపోయాయి. దీంతో భూగర్భ జలాలు కూడా అడుగంటాయి. ఇది ఒక చెన్నై నగర పరిస్థితే కాదు. దేశంలోని నగరాలన్నిటి పరిస్థితి ఇదేవిధంగా ఉన్నది. నగర ప్రణాళికల్లో విప్లవాత్మక మార్పులు రాకపోతే రాబోయే రోజులు దారుణంగా ఉంటాయనడానికి చెన్నై నగర పరిస్థితి ఒక హెచ్చరిక. మన దేశంలో చరిత్రలోనే అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనబోతున్నదని నీతి ఆయోగ్ తన నివేదికలో హెచ్చరించింది. 2020 నాటికి 21 నగరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలిపింది. ఈ 21 నగరాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలు కూడా ఉండటం గమనార్హం. నీటి వనరుల నిర్వహణను మెరుగుపరుచుకోవాలని, అదీ తక్షణం చేపట్టాలని కూడా సూచించింది. నీటి లభ్యత ఉన్నదనే అనుకున్నా, ఐదో వంతు గ్రామాలకు మాత్రమే నల్లా కనెక్షన్లు ఉండటం గమనార్హం. చెన్నై నగరంలో నీటికొరత మూలంగా అక్రమంగా భూగర్భ జలాలు తోడి ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీళ్ళను అమ్ముకునే వ్యాపారం భారీగా సాగింది. ప్రతి మధ్యతరగతి కుంటుంబం వేలా ది రూపాయలను నీళ్ళ కోసమే ఖర్చుచేయాల్సి న పరిస్థితి ఏర్పడ్డది. నీటి కొరత వల్ల తీవ్రంగా బాధలు పడ్డది ఈ డబ్బులు చెల్లించలేని అట్టడుగు ప్రజలు. ఒక దశలో డబ్బు పెట్టినా నీళ్ళు దొరుకడమే కష్టమైన పరిస్థితి. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. అసలు నీటి సమస్యే లేదని కూడా ప్రభు త్వ పెద్దలు మాట్లాడారు. పరిస్థితి దిగజారుతు న్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని న్యాయస్థానం చీవాట్లు పెట్టింది. వానలు పడుతాయి కదా అనే భరోసా తప్ప, స్వతహాగా నీటి కొరత తీర్చడానికి ప్రభుత్వం సిద్ధపడలేదని తప్పుప ట్టింది. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానానికి సమర్పించిన నివేదికను పరిశీలించినా పాలకుల అసమర్థత తెలిసిపోతుంది. చెన్నైలో 201 జలాశయాలు ఉంటే వాటిలో ఐదింటిని మాత్రమే పునరుద్ధరించినట్టు రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో వెల్లడించింది. దూపయినప్పుడే బాయి తవ్వడు మొదలుపెట్టినట్టు- నీటి కొరతను అధిగమించడానికి ఐదు వేల కోట్ల రూపాయల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభు త్వం కేంద్రాన్ని కోరడం ఆశ్చర్యకరం. నిధులతో తక్షణం నీళ్ళు రావు. మొదటినుంచి ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాల్సింది.దేశవ్యాప్తంగా నీటి లభ్యతపై కేంద్ర జల సంఘం వివరాలు భీతి గొలిపేవిగా ఉన్నాయి. దేశంలోని 91 ప్రధాన జలాశయాలలో 80 శాతం సాధారణం కన్నా తక్కువ నిలువ కలిగి ఉన్నాయి. ఇందులో పదకొండు జలాశయాల్లో అసలు నీరే లేదు. ఇప్పటివరకు వర్షపాతం 39 శాతం మాత్రమే ఉన్నది. ఇవన్నీ తాజా గణాంకాలు. గతేడాది నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ఇప్పటికైనా గమనించదగినది. మన దేశంలో చరిత్రలోనే అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనబోతున్నదని నీతి ఆయోగ్ తన నివేదికలో హెచ్చరించింది. 2020 నాటికి 21 నగరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలిపింది. ఈ 21 నగరాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలు కూడా ఉండటం గమనార్హం. నీటి వనరుల నిర్వహణను మెరుగుపరుచుకోవాలని, అదీ తక్షణం చేపట్టాలని కూడా సూచించింది. నీటి లభ్యత ఉన్నదనే అనుకున్నా, ఐదో వంతు గ్రామాలకు మాత్రమే నల్లా కనెక్షన్లు ఉండటం గమనార్హం.

## 'వాయిస్ ఆఫ్ యూత్' మొదటి యువత సదస్సు



విశాఖపట్నం : 'వాయిస్ ఆఫ్ యూత్' మొదటి యువత సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో వ్యవస్థాపకుడు భార్గవ్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల స్థాపన తరువాత, విద్యార్థుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అణిచివేయబడ్డాయి. వాళ్ళ హక్కులు సంరక్షించుకునేది ఎలా అని కూడా వాళ్ళకు తెలియలేకపోతుంది. దీన్ని ఆసరాగా తీసుకుని కార్పొరేట్ సంస్థలు ఆగడాలు మితిమీరిపోతున్నాయి.

ఇందులో పలు ఉదాహరణలు, ఫీజులు, పుస్తకాలు తమ వద్దనే కొనాలి అని నోటీసులు పెట్టి ఇబ్బంది పెట్టడం, అడిగిన సదుపాయాలు కల్పించలేకపోవడం లాంటివి జరుగుతుంది. దీనికి కారణం విద్యార్థులను విడదీసి, ప్రలోభపెట్టి వాళ్ళయందు సరైన నాయకత్వం లేక వాళ్ళ హక్కులు సంరక్షించుకొనే వీలు లేక 1989లో స్టూడెంట్ బాడీ ఎలక్ష బ్యాన్ అయిన తరువాత విద్యార్థులకు తమ హక్కుల పట్ల అవగాహనను దూరం చేస్తూ ఈ కార్పొరేట్ సంస్థలు పనిచేస్తున్నాయి.

మా మొదటి పనిగా పుస్తకాల బరువు నియంత్రణకు ఇదివరకే కేంద్రం ఇచ్చిన కొన్ని నియమాలను రాష్ట్రంలో కూడా అమలుపరచాలి అని విద్యాశాఖమంత్రికి వినతిపత్రం రాస్తున్నాము. ఈ సదస్సు ద్వారా చాలా సమస్యలను విద్యా ర్థులు మావద్ద మొరపెట్టుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో భార్గవ్, ప్రీతమ్, కావ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ చైల్డ్‌రైట్స్ ప్రొటక్షన్ వెల్ఫేర్ సంస్థ కార్యాలయంలో

## పేద పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం

**సంస్థ ఛైర్మన్ గంట్యాడ్ శంకర్‌బాబు ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు, బలపాలు, బిస్కట్లు, పండ్లు, చాక్లెట్స్ పంపిణీ**



విశాఖపట్నం: ద్వారకానగర్, నెహ్రూబజార్ పక్కన ఉన్న గ్రేటర్ విశాఖ చైల్డ్‌రైట్స్ ప్రొటక్షన్ వెల్ఫేర్ సంస్థ కార్యాలయం నందు పేద పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడమైనది. పేద పిల్లలకు పలకలు, బలపాలు, బిస్కట్లు, పండ్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పత్రి వరదరాజు పుట్టినరోజు సంద ర్భంగా పేద పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సంస్థ ఛైర్మన్ గంట్యాడ్ శంకర్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ అక్షరాభ్యాసం కార్యక్రమంలో సిఆర్ఎఫ్ సంస్థ ప్రతినిధులు పి.శశికళ, కొల్లి మహాలక్ష్మి, మొల్లి ఉమా, జి.శాంతకుమారి, జె.వి.ప్రకాష్, పి.రామ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ జి.గజలక్ష్మి, జామి చిన్నా తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఆర్ కేక్ కట్ చేసి అనంతరం పేదలకు సేవతోనే నిజమైన ఆత్మ సంతృప్తి, ఆనందం కలుగుతుందని వరదరాజు అన్నారు. అందరూ సేవా భావం కలిగివుండాలని, పేదలకు సేవా కార్యక్రమాలు చేయాలని, పిల్లలను ఆదుకోవాలని సంస్థ ఛైర్మన్ గంట్యాడ శంకర్‌బాబు అన్నారు.

## జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలుచేయాలి



ఏఒ రమామణికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్వి జి.ఫణీంద్ర కుమార్, నర్సీపట్నం మండల కమిటీ సభ్యులు రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయ ఏఒ రమామణికి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 241 జూనియర్ కళాశాలల్లో రెండు లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. దీనిలో మధ్యాహ్న భోజనంపై ఆధారపడి దాదాపు 50వేల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు.

ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేయడం వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కళాశాలలో అమలు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అప్పనదొర, జానీ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఏంటి రేబిస్ టీకాలు



నర్సీపట్నం : ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం వెటర్నరీ హాస్పటల్ నందు 250 పెంపుడు కుక్కలకు ఉచితంగా ఏంటి రేబిస్ టీకాలను పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.గణేష్ వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి సిహెచ్.గణేష్ కుక్కల పెంపకం దారులకు జునోటిక్ వ్యాధుల పట్ల తగు సూచనలు, నివారణ చర్యలు వివరించారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ రేబిస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు ప్రతీ సంవత్సరం జులై 6వ తేదీన నిర్వహించే ఈశిబిరాల్లో ఏంటి రేబిస్ టీకాలు వేయించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఎంపిడిఇవ హరి, జి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని సన్నిధిలో రక్షణ లేకుంటే ఎలా !



అమరావతి : వైవీ సుబ్బారెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం విజయవాడలో సుబ్బారెడ్డిని టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపీనాథ్ శెట్టి కలిశారు. రెండు రోజుల క్రితం తిరుమలలో విజిలెన్స్ సిబ్బందితో సమీక్షలో గోపీనాథ్ లేరు. అక్కడ చర్చించిన అంశాలపై సమీక్షించారు. భక్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాలని సుబ్బారెడ్డి ఆదేశించారు. ఇటీవల మణిమంజరి అతిథిగృహంలో చోరీ జరిగిన ఘటనపై విచారణ ఎంతవరకు వచ్చిందని అడిగారు. వీలైనంత త్వరగా సొత్తును రికవరీ చేయాలని కోరారు. తిరుమలలో వితరణ ఇచ్చిన అతిథిగృహాలకు ఏపీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం వారే సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. అంతేగాకుండా ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను కూడా నియమించే అంశాన్ని పరిశీలించాలన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సుబ్బారెడ్డి కోరారు.

## ఎమ్మెల్యేల రాజీనామా

బెంగళూరు: కర్ణాటకలో అనిశ్చితిలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం సంక్షోభం దిశగా పయనిస్తోంది. మరో 11 మంది కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఈ మేరకు ఎనిమిది మంది కాంగ్రెస్, ముగ్గురు జేడీఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన విషయాన్ని సభాపతి రమేశ్ కుమార్ నిర్ధారించారు.

## పరిశ్రమావసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్య

### గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్



సాగర్‌నగర్ : పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందించడం, ప్రతి విద్యార్థికి ఆద్యోగ అవకాశాలు మెరుగుపరచడం తమ లక్ష్యమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. నూతనంగా ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు గత 17 రోజులుగా నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస తరగతుల ముగింపు సందర్భంగా శనివారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తరగతి గదిలో తెలుసుకునే అంశాలకు తోడు ఎన్‌సిసి, ఎన్.ఎస్.ఎస్ వంటి సామాజిక సేవా విభాగాలలోను విద్యార్థులు చురుకుగా పాల్గొన్నాలని ఆయన సూచించారు.ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్, కంప్యూటర్ వ్యక్తిత్వాన్ని మలచుకోవడం అవసరమన్నారు. సాంకేతిక విద్యతో పాటు విద్యార్థులలో ఉండే క్రీడా నైపుణ్యాన్ని, కళలను సహితం గీతంలో ప్రోత్సహిస్తామ న్నారు. తరగతులకు హజరు కావడం వరకే విద్యార్థులు పరిమితం కాకుండా తమను మలచుకునే దీశగా ప్రయత్నం చేయాలని అప్పుడే విజయాలు సాద్యపడతాయన్నారు.

గీతం ముద్రణ -విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ వినడం అనే ప్రక్రియ ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజ నాలను వివరించారు. ఎన్.ఎస్.ఎస్ అధికారి ప్రొఫెసర్ బి.స్వామి గీతం విద్యార్థులు సామాజక సేవా కార్యక్రమాలలో ఏవిధంగా పాల్గోంటున్నారో వివరించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసుకుని ఉన్నత విద్యకోసం వచ్చిన విద్యార్థులకు జీవిత లక్ష్యాలను, వివిధ కోర్సులకు గల ఉపాధి అవకాశాలను, ప్రాంగణ నియామ కాలలో కంపెనీల ప్రాధాన్యతను నిపుణలతో వివరిచడంతో పాటు వత్తిడుతను అధిగమించడం, భావ ప్రకటనా సామర్థ్యాన్ని పెంచుకోవడం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను జోడిస్తూ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అనంతరం నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులు తమ స్పందనను తెలియజేశారు.

## ఘననీయంగా పెరుగుతున్న నూకాంబిక ఆదాయం



అనకాపల్లి : అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆదాయం రాను రాను ఘననీయంగా పెరుగుతుంది. హుండీ రూపంలో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి నగదు, బంగారం, వెండి రూపంలో చెల్లిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అందులో భాగంగా 58 రోజులకు చెందిన హుండీని శనివారం అధికారుల సమక్షంలో తెరిపించి, లెక్కించారు. 5వనెల 8ల తారీఖునుండి, 7 వ నెల 5 వ తారీఖు వరకు ఉన్న హుండీ లెక్కింపు ద్వారా 37 లక్షల, 33 వేల 825 రూపాయలు ఆదాయం లభించింది. అన్నధానానికి 26,489 రూపాయలు వచ్చింది. అలాగే బంగారం 48 గ్రాములు రాగా, వెండి రెండు కేజీల 130 గ్రాములు లభించింది. ఇది గతం కన్నా ఎక్కువ కావడం విశేషం. ఈ లెక్కింపులో ఆలయ సహాయ కమీషనర్ సుజాత, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరిశెట్టి రమణఅప్పారావు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జానీకి శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్



అనకాపల్లి ... అనకాపల్లి పట్టణ వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు మందపాటి జానకి రామరాజుకు అభిమానులు శనివారం ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివారం జాని జన్మదిన వేడుకలు జరగనున్నాయి. అయితే కొన్ని కారణాల రిత్యా ప్రముఖ వ్యాపార వేత్త వైసిపీ నాయకులు కొణతాల ప్రసాద్, కాండ్రేగుల శ్రీరామ్, ఉగ్గిన అప్పారావు తదితరులు ఉడ్‌పేటలోని ఆయన కార్యాలయంలో శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేసి మిఠాయిలు తినిపించారు. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## తెలంగాణలో భాజపా జెండా ఎగురవేస్తాం: షా

భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కాషాయ దళపతి

హైదరాబాద్: తెలంగాణలో ప్రజల బతుకులు బాగు పడాలంటే భాజపా గెలుపు అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరవేస్తామని, అదే తమ ధ్యేయమని వివరించారు. తెలంగాణ సహా, ఏపీ, కేరళలోనూ బలపడతామని ధీమా వ్యక్తంచేశారు. శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ హాల్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు లక్ష్మణ్, కిషన్ రెడ్డి, మురళీధర్ రావు, దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ శ్రేణులనుద్దేశించి అమిత్ షా మాట్లాడారు.

భాజపా అఖండ విజయం తర్వాత తొలిసారి ఇక్కడకు వచ్చా. తెలంగాణలోనూ త్వరలో భాజపా జెండా ఎగురవేస్తాం. అదే మా ధ్యేయం. తెలంగాణలో ప్రజల బతుకులు బాగుపడాలంటే భాజపా గెలవాలి. మొన్నటి ఎన్నికల్లో 20 శాతం ఓట్లు వచ్చాయి. అతిపెద్ద పార్టీగా భవిష్యత్‌లో అవతరించడం ఖాయం. ఆ దిశగా తెలంగాణ నేతలు కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేస్తున్నా అని అమిత్ షా అన్నారు.కొన్ని సిద్ధాంతాల ఆధారంగా భాజపా నడుస్తోంది. భాజపాలో వారసత్వ రాజకీయాలు లేవు. కుటుంబ పాలన లేదు. మేం విజయానికి పొంగిపోలేదు. ఓటమికి కుంగిపోలేదు. ఆ పార్టీ ఓటమిని తట్టుకోలేకపోతోంది. కాంగ్రెస్ ఓ కుటుంబంపై ఆధారపడిన పార్టీ. మా వల్ల ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్‌కు స్థానం లేకుండా పోయింది. భాజపాలో ప్రతి సభ్యుడికి ప్రాధాన్యం ఉంటుంది. కింది స్థాయి నాయకుడు ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం భాజపా కల్పిస్తోంది అని షా అన్నారు. బడ్జెట్‌లో రైతులకు, పేదలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, సమాజంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## వార్డ్ వాలంటీర్ల దరఖాస్తుకు ఆఖరు తేదీ ఈనెల10

భీమునిపట్నం : భీమిలి జోనల్ ఏరియాలో గల వార్డ్ వాలంటీర్ల నియామకం కొరకు ప్రభుత్వం వారు నిర్ణయించిన తేది ఈ నెల ఐదువ తేదిన కాకుండా ఈ నెల పదివరకు పొడిగించారు. గతంలో నిర్ణయించిన అర్హత అయిన డిగ్రీ పాస్ అయిన వారే కాకుండా ఇంటర్ పాస్ అయిన వారు కూడా అర్హులు అని ప్రభుత్వం నిర్ణయించారని జోనల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు తెలిపారు అర్హులైన వారు ఈ నెల పది లోగా అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పై నియామకంలో ఏబై శాతం మహిళలకు ప్రాదాన్యత ఇస్తున్నారని అన్నారు.

## యువకుడు ఆత్మహత్య

భీమునిపట్నం : భీమిలి డివిజన్ పదవ వార్డ్ గ్రంధాలయం వీధికి చెందిన మాదా బత్తుల ప్రసాద్ (23) ఐదవ వార్డ్ కొత్తపేట లోని తన స్నేహితుడు జగదీష్ ఇంటి లో ఉరిపోసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు ఉదయం పది గంటలకు స్నేహితుని ఇంటికీ వెళ్లి మాట్లాడ డానికి వచ్చిన ప్రసాద్ కొంత సేపు అక్క డే గడిపాడు తరువాత జగదీష్ అతడని కూర్చో బెట్టి స్నానానికి వెళ్ళాడు. బాత్ రూంకి బయట నుంచి గడియ పేట్టి వరండాలో లుంగీ తీసుకొని సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసు కున్నాడు జగదీష్ బాత్ రూం కి బ యట గడియపెట్టడంతో తలుపులు బాధ గా ప్రక్కింటి వారు చూసేసరికి ప్రసాద్ ఉరి వేసుకొని కనిపించాడు .ప్రసాద్ సీమెన్ గా ఎంపికై ఈ నెల 18 న ముంబాయి లో విధుల్లో చేరనున్నా డు దీనికోసం తల్లి దండ్రులు ఆరు లక్షలు ఖర్చు పెట్టారని తెలిసింది. ప్రసాద్ భీమిలి కి చెందిన ఓ యువతిని ప్రేమించాడు ఆమె అతని ప్రేమను తిరస్కరించడంతో మనస్తాపం చెంది ఆత్మ హత్య చేసుకున్నట్లు అతని స్నేహితులు చెపుతున్నారు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హెల్మెట్ లేకుంటే తప్పదు ఇక భారీ జరిమాన : జిల్లా ఎస్పీ రాజకుమారి

విజయనగరం : ఇక హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపేవారు ఈనెల 10వ తేదీ నుండి తప్పకుండా హెల్మెట్ ధరించాలని లేకుంటే మెటారు వాహన చట్టం కొత్త నిబంధనప్రకారం భారీగా జరిమానాలు విధిస్తామని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి స్పష్టం చేశారు. అధికశాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు తీవ్రగాయాలై, తీవ్ర రక్తప్రావంతో మృతిచెందుతున్నారని అన్నారు. వాహనదారులకు ఈ విసయమై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### ట్రైబల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా
## ఆర్ధిక సహాయం అందజేత



అరకులోయ : మండలంలో గల చిన్నలబుడు పంచాయతీలో గల మాలివలస, మంజగుడ గ్రామాల బాలింతలకు మరియు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్ధిక సహాయం చెక్కులు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు పొద్దుమోహన్ రావు, మోస్య రంజిత్ కుమార్ పంచడి లింగమూర్తి మోహన్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

### దీపికాలేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో
## విద్యార్ధులకు యూనిఫారమ్స్, బ్యాగ్‌లు పంపిణీ



పరవాడ: దీపికాలేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారము ప్రభుత్వస్కూల్ పిల్లలుకు యూనిఫారమ్స్, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. దీంట్లో బాగంగా కలపాక, వాడచీపురుపల్లి, దళాయిపాలెం తదితర ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులుకు సుమారు 80,000రూపాయాలు వెచ్చించారు. కలపాక 42మందికి, దళాయిపాలెం 30మందికి,వాడచీపురుపల్లి 17మంది విద్యార్ధులకు యూనిఫారమ్స్, బ్యాగ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో దీపికాలేడిస్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సరుగుడు గ్రామంలో శక్తి టీమ్ అవగాహన



నాతవరం : శనివారం సరుగుడు ఎంపియు స్కూల్, గ్రామంలో శక్తి టీమ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం శక్తి టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే 6309917171 నెంబరుకు తెలియజేయాలన్నారు.

## టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మొకర నారాయణరావు వర్ధంతి



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మొకర నారాయణరావు 7వ వర్ధంతి సందర్భంగా భీమిలి జూని యర్ కాలేజీ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ మొకర నారాయణరావు భీమిలి తెలుగుదేశం పార్టీలో కీలకమైన వ్యక్తని, భీమిలి మున్సిపల్ వైస్ చైర్మన్ గా రెండుసార్లు, వుడా డైరెక్టరుగా, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యునిగా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో ఉన్నతమైన పదవులను చేపట్టారని చెప్పారు. ఆయనకు కార్యకర్తలకు అండగా ఉండే వారని, తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసి, జీవితాంతం రాజకీయాలకు తన శేష జీవితాన్ని దార పోసారని తెలిపారు. ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రతీ ఒక్కరూ స్వర్గీయ మొకర నారాయణరావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, అప్పికొండ సూరిబాబు, కాసరపు నాగ రాజు, పెంటపల్లి యోగేశ్వరావు, దాసరి వెంకటేష్, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, వాడమొదలు సత్యారావు, కంచెర్ల కామేష్, రాజగిరి రమణ, ఆదర్శ హిందీ ప్రేమీమండలి అద్యక్షులు కె.ఎస్. ఆర్. కృష్ణారావు, గూడుపు రాజు, గండిబోయిన పొలిరాజు, వాసు పల్లి గరగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చన్న కోనేరును శుద్ధి చేస్తాం : జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని బుచ్చన్న కోనేరును శుద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. శనివారం బుచ్చన్నకోనేరు ప్రాంతంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఎకరాల విస్తీర్ణం కలిగిన బుచ్చన్న కోనేరు ఆక్రమణలకు గురయ్యిందన్నారు. బుచ్చన్న కోనేరులోని నీరు కలుషితమై అపరిశుభ్రంగా తయారయ్యిందన్నారు. ముందుగా కోనేరును శుద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే ఈ ప్రాంతంలో 108 కూడా లోపలికి వచ్చే పరిస్థితి లేకుండా రోడ్లు ఆక్రమణలకు గురయ్యిందన్నారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో



పెట్టుకుని రోడ్లు వెడల్పు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బుచ్చన్న కోనేరు ప్రాంతంలో ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణంలోని అన్ని చెరువులను పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే చెరువుల చుట్టూ మొక్కలునాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, తహశీల్దార్ సుధాసాగర్, కార్పొరేషన్ ఇఇ మత్స్యరాజు, డిఇ వంశీకృష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్లు హరిదాసు, శోభన్‌బాబు, ఎంహెచ్ఓ డా.ఫణీత, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో
## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది.నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర మాట్లాడుతూ భాజపా మాతృ సంస్థ అయిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ భావాలతో వారు ప్రారంభించిన పార్టీ వాజ్ పేయి అద్వానీ సుందర సింగ్ బండారి లాంటి మహనీయుల కృషితో భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు దేశంలో అధికారంలో ఉండి దేశ అభివృద్ధికి కృషి చేయటానికి అవకాశం కలిగిందని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర భాజపా మొదటి అధ్యక్షులు పీవీ చలపతిరావు మాట్లాడుతూ హిందూ మహాసభ అధ్యక్షులుగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ పని చేశారని దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలని భావించారని వారు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణత్యాగం చేశారని అన్నారు. డాక్టర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గొప్ప మేధావి అని అతి చిన్న వయసులో ముప్పై మూడు సంవత్సరాలకే కోల్కత్తా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు గా విశ్వవిద్యాలయ అభివ ృద్ధికి కృషి చేశారని బెంగాల్ రాష్ట్రంలో శాసనమండలికి ఎన్నికై ఆర్థిక మంత్రిగా పనిచేశారని స్వాతంత్ర్యానంతర కాంగ్రెస్ మరియు నెహ్రూ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ మంత్రివర్గం నుండి స్వచ్ఛందంగా వైదొలగాలని ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు రెండు జెండాలు ఇద్దరు ప్రధానులు ఉండకూడదని కాశ్మీర్ ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతిని ధిక్కరిస్తూ కాశ్మీర్‌కి వెళ్లి అక్కడ అరెస్టు కాబడి జైలులోనే అనుమానస్పదంగా మరణించడం జరిగిందని దేశంలో వారు మరణించిన జూన్ 23న బలిదానం దివస్‌గా పార్టీ జరుపుకుంటుందని జూలై 6న వారి జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ జాతీయ అధ్యక్షులు హొంమంత్రి అమిత్ షా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగర సభ్యత్వ నమోదు ప్రముఖ్ కాశీ విశ్వనాధ రాజు , రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ సింహాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి నారాయణరావు, నగర ప్రధాన కార్యదర్శులు కేశవకాంత్, రవీంద్ర రెడ్డి, దామోదర్ యాదవ్, నగర సోషల్ మీడియా ఇంచార్జ్ దానేష్ మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజకీయ ప్రయోజనం కోసం వైసీపీ పార్టీపై
## బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



### బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము

సబ్బవరం : రాజకీయ ప్రయోజనం కోసం వైసిపి పార్టీపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖజిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము అన్నారు. మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంలో శనివారం ప్రెస్‌మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొని టిడిపి వారు రాజకీయ ప్రయోజనాన్ని ఆశించి వైసిపిపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. టిడిపి ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రయోజనం ఆశించి సబ్బవరంలో భూగర్భ డ్రైనేజీ, డిగ్రీ కళాశాల, అన్నాకేంటీన్, అసకపల్లి దగ్గర సుజలస్రవంతి ప్రాజెక్టు శంకుస్థాపనలు చేసి గాలికి వదిలేసారని అన్నారు.వారి పని తీరు బాగా లేక సబ్బవరం మండలంలో వైసిపి పార్టీకి 9వేల మెజార్టీ ప్రజలు ఇచ్చారు. దీన్ని జీర్ణించుకోలేక స్థానిక సంస్థలు ఎన్నికలు దృష్టిపెట్టి పార్టీపై అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధీప్‌రాజ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సబ్బవరంలో ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సొంత నిధులతో స్వచ్ఛ్ భారత్ చేసి ఆసుపత్రిని ప్రక్షాళన దిశగా తీసుకుని వెళతామన్నారు. టిడిపి వారు 5 సంవత్సరాలు పరిపాలన చేసి ఏమి ఉద్దరించారన్నారు. మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నెల రోజులకే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. దీన్ని ప్రజలు కూడా హర్షిస్తున్నా రన్నారు.సబ్బవరం గోపాలనగర్‌లో బోరింగ్ వివాదం అధికారుల పనే గానీ మా పార్టీ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన వివరించారు. అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వం ముందుకు దూసుకుని వెళుతుందని టిడిపి వారు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంపాల అప్పారావు, గొర్లె అచ్చెంనాయుడు, కె.కోటయ్య, ధనిమిరెడ్డి శ్రీను, కర్రి బాబు, సబ్బవరపు సత్యనారాయణ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రామసభలోనే
## హక్కుల నిర్ధారణ చేయాలి

అనంతగిరి : గ్రామసభల ద్వారా నే గిరిజనులకు అటవి హక్కులు నిర్ధారణ చేయాలని ఇందుకుగాను గ్రామ సభలను నిర్వహించాలని గిరిజన సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. అప్పలనర్స కోరారు అటవీ హక్కుల సమస్యలపై స్థానిక సబ్ కలెక్టర్ వెంకటేశ్వరును వినతి పత్రం సమర్పించారు.జిల్లాలో గిరిజనుల సాగుబడి లో ఉన్నటువంటి భూములకు హక్కులు కల్పించాలని 53 వేల మంది దరఖాస్తు చేస్తే కేవలం 34 వేల మంది కి మాత్రమే అటవీ హక్కులు కల్పించారన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు సుందర్ నీలకంఠం, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల సమస్యలపై
## ప్రత్యేక గ్రీవెన్సు సెల్

విజయనగరం : జిల్లా పోలీస్‌శాఖలో పనిచేస్తున్న పోలీసు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల రెండో మంగళవారం సాయంత్రం 4 గంటనుండి 6 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్సు సెల్‌ను ఏర్పాటుచేశామని జిల్లా ఎస్పీ రాజకుమారి పేర్కొన్నారు. ఇకపై వారి సమస్యలను ఆయా తేదీల్లో జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే గ్రీవెన్సులో తెలపవచ్చని, అయితే సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగిలిన రోజుల్లో అధికారులను కలిసేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె తెలిపారు.

### వ్యవసాయ రుణాలపై అవగాహన కల్పిస్తున్న
## కాశీపట్నం ఎస్బీఐ సిబ్బంది



అనంతగిరి : కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో గల లబ్ధిదారులకు వ్యవసాయ రుణాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని కాశీపట్నం యస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నరసింహ రావు అన్నారు, శనివారం మండలంలోని పినకోట పెదకోట పంచాయతీ కేంద్రాలలో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులతో మాట్లాడారు రైతులు ఒక్కసారి కూడా బ్యాంకులకు రాకుండా ఉండడం సరికాదని ఎప్పటికప్పుడు అప్పు తెలుగు చెల్లిస్తే బ్యాంకు నుండి అధిక వడ్డీ నుండి విముక్తి కలుగుతుందని అలాగే అప్పు చెల్లించని రైతులు వాటిని రెన్యువల్ చేయించుకోవటం ద్వారా అధిక వడ్డీ నుండి విముక్తి కలుగు తుందని అన్నారు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునేందుకు బ్యాంకుకు రావాలని అలా చేయడం వల్ల కేవలం వ్యవసాయ రుణాలే కాకుండా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు బ్యాంకు ప్రోత్సహిస్తుందని ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. ఈ కార్య క్రమంలో పెద కోట మాజీ సర్పంచ్ జంప్రంగి దేవుడు, జాకీరు అప్పలకొండ, ఎస్బిఐ సిబ్బంది కృష్ణ కరస్పాండెంట్ సంజీవ రావు పాల్గొన్నారు,

### మళ్లకు అభినందనలు తెలుపుతున్న
## పారిశ్రామిక ప్రాంత మహిళలు



ములగాడ: జీవీఎంసీ 45వ పరిధిలో ఉన్న మహిళలు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు గుశిడపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ స్వగృహం నందు కలిసి జగన్ మోహన్ రెడ్డి గ్రామ వలంటీర్ల ను డిగ్రీ నుండి ఇంటర్ కు మార్చిన సందర్భంగా మహిళలందరూ కలిసి మళ్ళ విజయ్ ప్రసాద్ కు సాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు అనంతరం మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యంగా మహిళలకు అన్ని రంగాల్లోనూ వారికి అండగా ఉంటూ ముందుకు నడిపిస్తారని గ్రామీణ వాలంటీర్లు డిగ్రీ నుండి ఇంటర్మీడియట్ మార్చడం ద్వారా ఎంతోమంది మహిళలకు ఉపాధి కలుగుతుందని ఉద్దేశంతో ఇంత మంచి అవకాశాన్ని కల్పించారని దీనిని మహిళలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నగర ప్రదాన కార్యదర్శి గణేష్ మిశ్రా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### బీజేపీ సభ్యత్వ తీసుకున్న
## 10 కుటుంబాలు



నాతవరం : బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు గొంప సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నాయకులు లక్కోజు త్రిమూర్తులు(విక్రమ్), భవానీ, రుషి ఇంటి వద్ద గల 10 కుటుంబాలు సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఎర్రినాయుడు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బిజెపి హవా నడుస్తుందన్నారు. గ్రామాల్లో బిజెపి బలోపేతానికి కృషిచేస్తున్నామన్నారు. అనంతరం వివిధ విభాగాల సభ్యులను ఎన్నికున్నారు. సహ ప్రముఖ్‌గా విక్రమ్, సోషల్ మీడియా ప్రముఖ్‌గా సబ్బి కుమారస్వామి, సోషల్ మీడియా సహ ప్రముఖ్‌గా గొంప సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పి.సూరిబాబు, చింతకాయల చిట్టిబాబు, వేముల సూర్యనారాయణమూర్తి, జగదీష్, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త బాబుజగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

విశాఖపట్నం : భారత స్వాతంత్ర్యసమరయోధులు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలో యన్‌యన్ కాలని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ ఆధ్వర్యం లో ఇంచార్జ్ హెచ్ యం యస్. ఉమాదేవి అధ్యక్షతన వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘణంగా నివాళులు అర్పించారు.

# బోర్లకు మరమ్మతులు

రోలుగుంటః ఆర్‌డబ్ల్యూఎస్ మండలశాఖ ఏఈ ఉష బోర్ల మరమ్మత్తు చర్యలు చేపట్టారు. మండలంలో గల నూకందొరపాలెం, జానకిరాంపురం, జెపి.అగ్రహారం గ్రామాల్లో మరమ్మత్తులకు గురైన బోర్లకు సంబంధించి నాలుగు రోజులుగా వచ్చిన ఫిర్యాదుల మేరకు వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఏఈ ఆదేశించారు. ఈ మేరకు సిబ్బంది మరమ్మత్తులు పూర్తి చేశారు. ఈ ఏడాది వేసవిలో బోర్ల మరమ్మత్తులకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులపై స్పందించి మరమ్మత్తులు పూర్తి చేసి వినియోగంలోకి తేవడం జరిగిందని ఏఈ తెలిపారు.

## సేవ చేయడంతోనే నిజమైన సంతృప్తి

నాతవరం : సేవ చేయడంతోనే నిజమైన సంతృప్తి ఉంటుందని జిల్లేడుపూడి గ్రామానికి చెందిన కొరుప్రోలు లక్ష్మీనారాయణ అన్నారు. తన సొంత ఖర్చులు రూ.లక్షతో జిల్లేడిపూడి నూకాంబిక ఆలయంలో నిర్మించిన పార్కును దేవతా విగ్రహాలను భార్య లక్ష్మితో కలిసి ప్రారంభించారు. తన మనవరాలు ధన్విశ్రీ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నోటు పుస్తకాలు అందించానన్నారు.

## పశువైద్య కేంద్రం మార్పు

మాకవరపాలెం : మాకవరపాలెంలో పశువైద్య కేంద్రాన్ని మార్పు చేశారు. ఈ కేంద్రానికి శాశ్వత భవనం లేకపోవడంతో స్థానిక బిసి కాలనీని కమ్యూనిటీ భవనంలో చాలా కాలం నుంచి కొనసాగుతుంది. ఈ భవనం కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో మండల పరిషత్ కార్యాలయం పక్కన ఖాళీగా ఉన్న పాత వ్యవసాయశాఖ కార్యాలయంలోకి మార్పు చేశారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు.

## యలమంచిలి మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి సూర్యకళ

యలమంచిలి రూరల్ : యలమంచిలి పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘం పాలకవర్గాల పదవీ కాలం ముగియడం ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యలమంచిలి మున్సిపాలిటీకి ఆర్డీవో సూర్యకళ ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యలమంచిలి పట్టణ పరిధిలో పారిశుద్యం నిర్వహణ, తాగునీటి సరఫరాపై దృష్టిసారిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

### గ్రామ వాలంటీర్ పోస్టులకు 1550 దరఖాస్తులు

మాకవరపాలెం : 280 గ్రామ వాలంటీర్ పోస్టులకు గాను సుమారు 1550 దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ విద్యాసాగర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 280 గ్రామ వాలంటీర్ పోస్టులకు గాను 1550 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇక్కడితో గడువు ముగిసిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.



*ప్రపంచ జంతుకారక వ్యాధి నిరోధక దినోత్సవం సందర్భంగా అగనంపూడి పశువైద్యశాల లో జివిఎమ్సి వారి సౌజన్యం తో ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకా శిభిరంను డా. కె. జగన్మోహనరావు ప్రారంభించారు. పెంపుడు జంతువులు యజమానులకు జంతువుల నుండి మనుషులుకు వచ్చే వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. GVMC 57 వ వార్డు వైఎస్సార్ సిపి నాయకులు గొక్యాడ అప్పలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, టిడిపి నాయకులు విందుల జగన్, సిబ్బంది మరియు పెంపుడు జంతువుల యజమానులు హాజరైనారు.*

### ఘనంగా లైన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం ఆద్వర్యంలో వనం - మనం కార్యక్రమం



అన్నవరం.... తూ.గో.జిల్లా అన్నవరం...... తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల నందు లైన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం ఆద్వర్యంలో శనివారం వనం - మనం కార్యక్రమంలో భాగంగా లైన్స్ క్లబ్ సభ్యులు కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి జన్మ దినోత్సవమును పురస్కరించుకొని క్లబ్ అధ్యక్షులు శ్రీమతి పర్వత.జానకీ దేవి చేతుల మీదుగా క్లబ్ సభ్యులు అందరూ కళాశాల ఆవరణములో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శ్రీమతి.పర్వత.జానకీ దేవి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించాలని,ప్రతీ ఒక్క విద్యార్థి ఒక్క మొక్కను నాటితే అవి వాతావరణ కాలుష్యాన్ని కాపాడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టివికె.రామలింగేశ్వ రరావు,అడపా.సత్తిబాబు,మత్స.నాగేశ్వరరావు,పర్వత.వివేక్,యన్.య స్.యస్ అధికారులు ఘంటసాల.వెంకట్, ముత్యంబ, మలిరెడ్డి.వెంకట్రాజు,సుంకర.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికి అందుబాటులో బంగారు నగలు

- జోస్ ఆలుక్కాస్ షోరూంలో బంగారు ఆఫర్లు
- యంపీ ఎంవివి. సత్యనారాయణ
- ఘనంగా ఏడవ వార్షికోత్సవ సంబరాలు



డాబాగార్డెన్స్: అన్ని వర్గాల వారికి బంగారం, వెండి వస్తువులు అందుబాటులో ఉండేటట్లుగా సంపత్ వినాయక ఆలయం వద్ద గల జోస్ ఆలుక్కాస్ బంగారం షోరూంలో ఆఫర్లు ప్రకటించడం ఎంతో ఆనందదాయకమని విశాఖ ఎంపీ ఎంవివి. సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం షోరూమ్ 7వ వార్షికోత్సవ సంబరాలను ఎంపీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఎన్నో రకాల డిజైన్స్ ను అందుబాటులో ఉంచడం సంతోషించదగ్గ విషయం అని పేర్కొన్నారు.

గత ప్రేమికుల రోజు సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలు సురేంద్ర కుమార్, మౌనిక దంపతులకు మున్నార్ టూర్ ప్యాకేజీ బహుమతిని ఎంపీ చేతుల మీదుగా అందించారు. జోస్ ఆలుక్కాస్ షోరూం మేనేజర్ షబ్బీర్ మాట్లాడుతూ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా తమ షోరూంలో కొనుగోలుదారులకు పలు రాయితీలు అందించామన్నారు. ప్రతి 30 వేల రూపాయలు పైబడి కొనుగోలు చేసిన వారికి ఉచితంగా బంగారం నాణెం అందిస్తున్నామని తెలిపారు. తమ షోరూం వినియోగదారులకు నిర్వహించిన పోటీలలో విజేతలు తమ షోరూం కస్టమర్లు కావడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

కార్యక్రమంలో జోక్స్ అలుకాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి : దాడి సత్యనారాయణ



ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కోరమండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి పనులు చేయించు కుంటున్నారు దీంతో స్థానిక ప్రజలు ఉపాధి లేక రోడ్డున పడుతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆయనకు కలిసి ఈ విషయంపై ఆయనకు వినతిపత్రం అందించాను ఆయన సానుకూలంగా స్పందించి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్థానికులకు 75% ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజుల్లో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వరాల రూపంలో ప్రజలకు అందిస్తున్నారని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధిపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అంటూ మంత్రి అవంతి శ్రీనివాసరావు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు వీటిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు కోరారు ఇదేవిధంగా పారిశ్రామిక ప్రాంతం 45 వార్డు నుండి 49 వ వార్డు పరిధిలో సుమారు ఒక లక్షా 50 వేల మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారు ఇక్కడున్న హెచ్పిసిఎల్ కోరమండల్ ల్ ఆలీఫ్లోరైడ్ పరిశ్రమల నుండి రాత్రనకా పగలనకా ఇష్టానుసారంగా వేస్ట్ గ్యాస్ ఉపరిసర ప్రాంతం అంతా వ్యాపించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతూ అస్వస్థతకు గురవుతున్నారు ముఖ్యంగా గర్భిణీలకు పిల్లలు అంగవైకల్యంగా పుట్టడం ముసలి వాళ్లు ఊపిరాడక చాలామంది మరణిస్తున్నారని దీనిపైన ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే లేదంటూ ఈ కాలుష్య కోరలు నుండి ఈ ప్రాంత వాసులను కాపాడాలని జిల్లా కలెక్టర్ కు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ వినతి పత్రం అందించారు ఆయన సానుకూలంగా స్పందించి కాలుష్యంపై తగు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు దీంతో దాడి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీపీఎస్సీ అభ్యర్థులకు రాత పరీక్ష

విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్, విజయవాడ వారు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ స్క్రీనింగ్ వ్రాత పరీక్ష తే.07.07.2019 దిన జరపదలచినారు. ఇందుకు గాను విశాఖపట్నం జిల్లాలో మొత్తం 4,861 మంది అభ్యర్థులు, 14 పరీక్షా కేంద్రాలలో సదరు పరీక్షకు హాజరు అగుదురు. పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు చేయుటకుగాను, జిల్లా కోర్డినేషన్ సమావేశం సంబందిత పోలీస్, మెడికల్ హెల్త్, జి.వి.ఎం.సి., విద్యుత్ శాఖ, మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., అధికారులతో మరియు సంబందిత స్కూల్/కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం జరపడమైనది. పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12.30 గం.ల వరకు జరుగును. అభ్యర్థులు పరీక్షా సమయం నకు ఒక గంట ముందుగా సంబంధిత పరీక్షా కేంద్రాలకు హాజరు కావలెను. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల లోనికి ఏ విధమైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తీసుకుని రాకూడదు. ఓ.ఎం.ఆర్. సమాధాన పత్రాలలో ఎటువంటి దిద్దు బాటు వున్నా సదరు జవాబు పత్రం ఇన్-వాలిడ్ (Invalid) కాబడును. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అందరు వారియొక్క హాల్ టిక్కెట్ లో గల సూచనలు తప్పకుండా పాటించవలెను. అభ్యర్థుల కొరకు కలక్టరు వారి కార్యాలయపు టోల్ ఫ్రీ నెం.180042500002 హెల్ప్ లైన్ ఏర్పాటు చేయుట జరిగినది మరియు ఏమైనా సందేహాల కొరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్, విజయవాడ నుండి వచ్చిన Sri Murthy, Asst. Secretary, 9014550966, Sri Ramana, ASO 9948319163 వారిని సంప్రదించ వచ్చును. సదరు సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ= .గున్నయ్య, డి-విభాగం పర్యవేక్షకులు పి.వి.రత్నం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదులో చిలుకూరి

అన్నవరం...... తూ.గో.జిల్లా బిజెపి సభ్యత్వం లో భాగంగా ప్రత్తిపాడు మండలంలో ఏలూరు గ్రామంలో బిజెపి నాయకులైన ఐకార్ సభ్యులు చిలుకూరి.రామ్ కుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా దాడిశెట్టి.శేషగిరి ఆధ్వర్యంలో చిలుకూరికి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం రామ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 25,000 నుండి 30,000 సభ్యత్వలు నమోదు చేసే విధంగా ముందుకు వెళ్లుచున్నామని తెలిపారు.ఈ కర్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా రాజకీయలకు అతీతంగా తన వంతు సహయ సహకారాలు అదిస్తానని కేంద్ర ప్రభుత్వం కుడా ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిశీదని ఆ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీజేపీలో మా సమక్షంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులు జరుగుతున్నాయని ఇంకా అనేక మంది పార్టీలోకి జాయినింగ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చిన్న దుకాణ దారులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని. రూ.1.5 కోట్ల కంటే తక్కువ వ్యాపారం ఉన్న వారికి ఈ పెన్షన్ పథకం అమలవుతుందని వెల్లడించారు.2019-20 వ ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను 2019,జులై 05వ తేదీన లోక్ సభలో ప్రవేశ పెట్టారని.ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మైదాన ప్రాంత గిరిజన గ్రామాలకు ఏజెన్సీ గ్రామ వాలంటీర్ల నిబంధనలు వర్తింపజేయాలి



రోలుగుంటః మైదాన ప్రాంత గిరిజన గ్రామాలకు ఏజెన్సీ గ్రామ వాలంటీర్ల నిబంధనలు వర్తింపజేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మైదాన ప్రాంత గిరిజన సంఘం నాయకులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు. శనివారం రోలుగుంట మండల కేంద్రంలో మైదాన ప్రాంత గిరిజన సంఘం కిమిడి పోతురాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోలుగుంట, రావికమతం మండలం పరిధిలో 68 గిరిజన గ్రామాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీలో ఉన్న భగత, కొండదొర తెగలు ఉన్నాయన్నారు. కానీ ఏజెన్సీలో ఉద్యోగ అవకాశాలు, విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఉన్న కానీ మైదాన ప్రాంతంలో గిరిజనులు అందటంలేదన్నారు. తక్షణమే ఏజెన్సీ గ్రామ వాలంటీర్స్ విద్యా హక్కు 10వ తరగతి నిబంధనలు ఉన్నాయని, కానీ మైదాన ప్రాంతానికి వర్తింపజేయాలన్నారు. రావికమతం, రోలుగుంట మండల పరిధిలో ఎన్నికల ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే అర్జాపురం, అర్ల గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ నెలాఖరులో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని రెండు మండలాల గిరిజన సమావేశం తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర వై కా పా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం : మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహిం చారు. ముందుగా ఆయనకు చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీను, సేనాపతి అప్పారావు,కటుమూరి సతీష్,బొడ్డు ఎర్రు నాయుడు,ముత్యం సూర్యారావు, పి.సునీత,కె.పి.రత్నాకర్,పైడి రమణ, దుప్పలపుడి శ్రీనివాస్,రాయుడు శ్రీను,షేఖ్ బాబ్జి,కె.చిన్నా,పద్మశేఖర్, విశ్వనాధ రాజు, కె.సుశీల తదితరులు, పార్టీ రాష్ట్ర, పార్లమెంట్, సిటీ, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



విశాఖ సిటీః విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ సామాజిక బాధ్యత లో భాగం గా పోర్ట్ పరిసరాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలు , స్కూల్ బ్యాగ్స్‌ను శనివారం పంపిణీ చేసింది.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఫైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ శరగడం శివకుమార్ ఆధ్వర్యంలో జీవీఎంసి ప్రైమరీ స్కూల్ కంచరపాలెం, జివిఎంసీ ప్రైమరీ స్కూల్ కే.కాలనీ, అంగన్వాడీ స్కూల్,కే.కాలనీ, టి ఆర్ ఎం అంగన్వాడీ స్కూల్ లలో పుస్తకాలు బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగధి పతులు, ఉన్నతాధికారులు, అధికారులు స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## బాక్సింగ్ క్రీడాకారులకు చేయూత

ములగాడ: జీవీఎంసీ 48వ పరిధిలో ప్రకాష్ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు ఎస్ ఎన్ ఎస్ బాక్సింగ్ క్లబ్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారు ఈ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులకు శనివారం గూడేల బాబురావు ఆర్.కె.పురం రాజు పాల్గొని బాక్సింగ్ క్రీడాకారులకు ఉచితంగా బాక్సింగ్ గ్లౌజులను అందజేశారు అనంతరం బాబురావు రాజు మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులని ఎస్ ఎన్ ఎస్ బాక్సింగ్ క్లబ్ ద్వారా ఎంతోమంది క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యం చూపించి ఈరోజు మంచి స్థాయిలో ఉన్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని క్రీడాకారులకు మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు బాక్సింగ్ కోచ్ కనకరాజు సంతోష్ మాట్లాడుతూ మా బాక్సింగ్ క్లబ్ కు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు



### వై ఎస్ ఆర్ పింఛను కానుక పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



శ్రీకాకుళం, : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ ఆర్ పింఛను కానుక పోస్టర్ ను, పింఛను పాసు పుస్తకాలను జిల్లా కలెక్టర్ జె నివాస్ శని వారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఈ పోస్టర్లను, పాసు పుస్తకాలను ముద్రించి సిద్ధం చేసింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర పూర్వ ముఖ్య మంత్రి దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి రోజున వైఎస్ ఆర్ పింఛను కానుకను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నదానిలో భాగంగా జిల్లాలో ప్రతి పంచాయతీ వారీగా పంపిణీ చేస్తున్న సంగతి విదితమే. జిల్లాలో 3,47,798 మందికి వైఎస్ ఆర్ పింఛను కానుక క్రింద రూ.83.72 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నివాస్ తెలిపారు. వృద్ధాప్యపు పింఛనుతోసహా వితంతు, చేనేత, దివ్యాంగ, కల్లుగీత, అభయహస్తం, ట్రాన్స్ జెండర్, మత్స్యకారులు, ఒంటరి మహిళ, డప్పు కళాకారులు, సాంప్రదాయ చర్మకారులు, కిడ్నీ బాధితులకు పింఛను పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వం పెంచిన పింఛనులను ప్రతి ఒక్కరూ అందుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ.కళ్యాణ చక్రవర్తి, పరిపాలన అధికారి దొర, ఏరియా కోఆర్డినేటర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాడి సత్యలింగం నాయకర్ డిగ్రీ కళాశాలలో

## ప్రపంచ జోనోసెస్ డే పై అవగాహన కార్యక్రమం




కాకినాడ : జగన్నాథపురం మల్లాడి సత్యలింగం నాయకర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.హెచ్.సి.ఎస్.వి.వి.రమణమూర్తి అధ్యక్షతన ప్రపంచ జోనోసెస్ డే పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పశుసంవర్ధక శాఖ డా॥.కాపుగంటి కోటేశ్వరరావు విద్యార్థులనుద్దేశించి జంతువుల నుండి మానవులకు వచ్చే వ్యాధుల గురించి వివరించి చెప్పారు. ఎంతో మంది మనుషులు ఇంట్లో పెంపుడు జంతువులు పెంచుకుంటున్నారు. కానీ తగిన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం లేదని చెప్పారు. వాటి వల్ల వచ్చే వివిధ వ్యాధులును విద్యార్థులకు విశదీకరించారు. అంతే కాకుండా బయట వాడే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాడే పదార్థాల గురించి కూడా వివరించి, వాటి వలన వచ్చే వ్యాధులు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకి కొన్ని ప్రశ్నలు వేసి జవాబులు చెప్పిన వారికి బహుమతులు ఇచ్చారు. ముందుగా ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎడ్వైజరీ బోర్డు మెంబర్ మానికరెడ్డి సత్యనారాయణ డా॥ కోటీ పరిచయం చేసి, ఎన్.ఎస్.ఎస్. ద్వారా ఇలాంటి విషయాలు నేర్చుకుని, వాటిని ప్రజలకు విస్తరింప చేయాలని, ఇదే మన కర్తవ్యం అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె.అమరేశ్వరరావు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య టి.బైరాగి రెడ్డి నియామకం

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా పర్యావరణ శాస్త్ర విభాగం సీనియర్ ఆచార్యులు టి.బైరాగి రెడ్డి నియమితులయ్యారు. ఆచార్య కె.నిరంజన్ పదవీ కాలం ముగియడంతో రిజిస్ట్రార్‌గా ఆచార్య బైరాగిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. శనివారం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో బైరాగి రెడ్డికి ఉత్తర్వులు అందజేసి అభినందించారు. అనంతరం సాయంత్రం నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య బైరాగి రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆచార్య కె.నిరంజన్ నుంచి రిజిస్ట్రార్‌గా ఆచార్య బైరాగి రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఆచార్య టి.బైరాగి రెడ్డి సాయంత్రం 5.15 గంటలకు పదవీ బాధ్యతలను చేపట్టారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావులు బైరాగి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**పర్యావరణ మిత్రుడు...అందరికీ ఆప్తుడు...**

ఆంధ్రవిశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం ఆచార్యునిగా ఆచార్య టి.బైరాగి రెడ్డి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పిహెచ్‌డిలో బంగారు పతకాన్ని సాధించారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ పరిశోధన, రెండున్నర దశాబ్దాల పరిశోధన అనుభవం కలిగి ఉన్నారు. ఇప్పటికే వంద పరిశోధన పత్రాలను ఆయన జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించారు. 16 పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించారు. ఆచార్య బైరాగి రెడ్డి పర్యవేక్షణలో 34 మంది పరిశోధనలు జరిపి డాక్టరేట్ స్వీకరించగా, మరో 8 మంది విద్యార్థులు తమ పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్‌లు స్వీకరించడానికి సిద్దంగా ఉన్నారు. ఇప్పటి వరకు 9 మంది ఎంఫిఎల్ పట్టాలు అందుకోగా, మరొకరు ఎంఫిఎల్ డిగ్రీ అందుకోవడానికి సిద్దంగా ఉన్నారు. ఆచార్య బైరాగి రెడ్డి ఇప్పటి వరకు 8 జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించారు.



**పర్యావరణ పరిశోధనకుడు...**

ఆచార్య బైరాగి రెడ్డి ఎన్విరాన్‌మెంటల్ మైక్రోబయాలజీ, ప్లాంట్ యానిమల్ ఇంటరాక్షన్స్, సాయిల్ క్వాలిటీ, వాటర్ క్వాలిటీ, ఎయిర్ క్వాలిటీ అంశాలలో నిష్ణాతులు, జిఐఎస్ స్టడీస్ ఆన్ డంప్ సైట్స్ ఆఫ్ విశాఖపట్నం, కాకినాడ అంశాలపై పరిశోధనలు జరిపారు. పర్యావరణ శాస్త్ర ఆచార్యునిగా, వాయు, నీటి నాణ్యతలపై విశాఖ పోర్ట్ ట్రస్ట్ ఏరియాలో పరిశోధన ప్రాజెక్టును నిర్వహించారు. పర్యావరణ, సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశాలపై వైవిధ్యమైన పరిశోధనలు నిర్వహించారు.అరకు, పాడేరు మండలాలలో భూగర్భ జలాల నాణ్యతపైన, బార్క్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో జీ వైవిధ్యంపై, కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసే ప్రాంతంలో ఫ్లోరా, ఫూనాపైన, కాపులుప్పాడ డంపిగ్‌యార్డ్ పరిసర ప్రాంతాలో భూగర్భ జలాల నాణ్యతపైన, ఫార్మా పరిశ్రమల కేంద్రమైన పైడి భీమవరంలో భూగర్భ జలాల నాణ్యత పరిశీలన, విశాఖ నగరంలో 60 ప్రాంతాలో నీటి నాణ్యత అధ్యయనం, భారత అణుసంస్థ పరిశోధన ప్రాజెక్టులను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. భారత అణుసంస్థ ప్రాజెక్టులను సమర్థవంతంగా

నిర్వహించారు. హార్బర్ వాటర్ క్వాలిటీని అధ్యయనం చేయడం తదితర పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించారు.

# విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




విశాఖపట్నం: విద్యార్థులు స్నేహ భావంతో మెలగుతూ ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ వీసీ కార్యాలయంలో ర్యాగింగ్ నిరోధ పోస్టర్‌ను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.బైరాగి రెడ్డి, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య జి.సుధాకర్, సిడిసి డీన్ ఆచార్య పాండు రంగా రెడ్డి, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్యకారుల కోటా పెంచాలి!

## అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనంలో ఆంధ్ర మాలమహానాడు కొండబాబు

కాకినాడ: కేంద్ర బడ్జెట్ లో మత్స్యకారుల ప్రాధాన్యత తగ్గించారని అందుకై రాష్ట్ర బడ్జెట్ నందు వారికి మెరుగైన విధంగా నిధులు పెంచాలని, దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలని ఆంద్రా మాలమహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక గాంధీ భవన్ లో శనివారం జరిగిన అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటికీ మత్స్యకార బ్రతుకుల్లో వెలుగు నింప వలసిన పాలక ప్రభుత్వాలు దానిని విస్మరించాయని ఆయన చెప్పారు. అగ్నికుల క్షత్రియుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి పాద యాత్ర సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కొండబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ అధ్యక్షుడు చేతన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, మత్స్యకార యునివర్సిటిని ప్రారంభించాలని, మత్స్యకార పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వం తయారు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్, ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ మహిళా అధ్యక్షురాలు కామిరెడ్డి లలితాదేవి, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, అగ్నికుల క్షత్రియ జిల్లా నాయకుడు అడపా వెంకన్న తదితరులు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు దళిత నాయకుడు ఏనుగుపల్లి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూలే మత్స్యకార




సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా అడపా వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఆకుల కృష్ణ, జి.అప్పారావు ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరిగా ఆకుల పనసరాముడు, ట్రెజరర్ గా అడపా సాంబ, జిల్లా కమిటీ సభ్యులుగా ఆకుల భద్రం, ఆకుల ఏడుకొండలు, అడపా రవికుమార్, ఆకుల రమణలను సభలో ఎన్నుకున్నారు.

# డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశాయ్ ఆదర్శనీయుడు

కాకినాడ: జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆనాటి సేవాఫలితమే భాజాపా నేడు శక్తివంతమైనపార్టీగా ఆవిర్భవించినదని ఆయన సేవలు ఆదర్శనీయమని భాజాపా జిల్లా అధ్యక్షులు మాలకొండయ్య అన్నారు.శనివారం స్థానిక మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలిక ఆశ్రమ పాఠశాలలో శ్యామ్ ప్రసాద్ జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చిట్నీడి మట్లాడుతూ స్వాతంత్రం రాకముందు నుండి భారత రాజకీయాలలో పని చేసిన శ్యామ్ ప్రసాద్‌హిందువులను ఏకం చేస్తూ జన సంఘ్‌ను స్థాపించి గట్టి పునాదులు వేసారన్నారు.నాటి కృషి ,త్యాగాల ఫలితమే నేడు భాజాపా అత్యంతశక్తి వంతమైన పార్టీగా ఆవిర్భవించి అవినీతి రహిత పాలన అందిస్తుందన్నారు.అనంతరం నగర అధ్యక్షులు చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ డా.శ్యామ్ ముఖర్జీ విద్యావంతుడని ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ జనసంఘ్ అనే పార్టీని ఏర్పాటు చేసి భారతీయ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి సందర్శించడానికి పర్మిట్ తీసుకొని వెళ్ళాలని ఆర్టికల్ 370 ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక విధానం కల్పించడం



వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేయడానికి జమ్మూ రాష్ట్రం వెళ్ళడం అరెస్టు కావడం అదే జైలులో ఆయన మరణించడం వివాదాస్పం అయ్యిందన్నారు. ఈ రోజుకూ వారి మరణం పై విచారణ జరులేదన్నారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ఆర్టికల్ 370ని రద్దు చేయమని డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి తెలియజేసారు.అనంతరం విద్యార్థులకు దుస్తులు, బిస్కెట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి 36 వార్డు కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న, బండారు భాస్కార్,సీనియర్ సెల్ కన్వీనర్ సుబ్బారావు,నండూరి కృష్ణ,నగర ఉపాధ్యాక్షులు పెండెం శ్రీదేవి,,సంగాని సత్యం గోపాలకృష్ణ,సభ్యత్వ ప్రముఖ్ జీజీ.కళ్యాణ్,నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు గూటూరి పద్మ, ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి

## జెసి-2 సత్తిబాబు




కాకినాడ: పెంపుడు జంతువుల యజమానులు తప్పని సరిగా వ్యాధినిరోధక టీకాలు వాటికి వేయించాలని జెసి-2 ఇ .సత్తిబాబు సూచించారు.ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ పశువుల ఆసుపత్రి నందు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులలో ముఖ్యంగా శునాకాల వలనర్యాబిస్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందన్నారు.ఇందుకు ప్రభుత్వం ఉచితంగా పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తుందన్నారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్‌భంగా ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని జంతు ప్రేమికులు అందిపుచ్చుకొని తమ పెంపుడు జంతువులకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు.పశు సంవర్ధక జేడీ ఎన్‌టి. శ్రీనివాసరరావు మాట్లాడుతూ ఉచిత వా&క్ష్మీధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి డోసులు వ్యాక్సిన్‌లు అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణకు వ్యాక్సిన్ తప్పని సరి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు జి.శ్రీనివాసరరావు, డిడి.ప్రసాదరావు, డి.శంకరరావు,కె.వెంకటరావు,డా. కృష్ణమూర్తి , పశువైద్య అధికారులు డా.ప్రమీళ, డా. సందీప్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య బిజినెస్ స్కూల్‌లో ఉత్సాహంగా స్నాతకోత్సవం




కాకినాడ: గండేపల్లి సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు స్నాతకోత్సవం అత్యంత ఉత్సాహంగా పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో 2013-15, 2014-16, 2015-17, 2016-18 విద్యాసంవత్సరంలో పి.జి.డి.ఎం కోర్సు నందుఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, అలాగే 2013-16, 2014-17, 2015-18, 2016-19 విద్యాసంవత్సరంలో బి.బి.ఏ కోర్స్ నందు, 2015-17, 2016-18 విద్యాసంవత్సరం లో జి.ఎం.బి.ఏ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలును ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సి- పోర్ట్ జనరల్ మేనేజర్ జాకబ్ సత్యరాజ్, అపర్ణ సిరామిక్ ఇండియా ప్రై.లి.జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.వెంకటేశ్వరావులు విచ్చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం లో బిజినెస్ స్కూల్ డైరెక్టర్ డా.ఎన్.సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థుల మరియు తల్లితండ్రుల కలలకు అనుగుణంగా చేసిన ప్రయత్నంలో విజయం సాధించింది అనే విషయం తల్లి తండ్రుల కళ్ళలోనూ,విద్యార్థి ముఖాలలోను ఆనందం చూస్తే అర్థం అవుతుందని, నిరంతర కృషి ఫలితమే విద్యార్థులు తమ తమ ఆశలకు ఆశయాలకు అనుగుణంగా మంచి స్థాయిలో స్థిరపడటానికి కారణం అని అందుకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నాని అన్నారు. ప్రతి ఒక్కరు తాము ఎంచుకొన్న మార్గంలో విజయం సాధించాలని అభిలషిస్తున్నానని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. ఆస్థాశర్మ కళాశాల యొక్క నివేదిక ను చదివి వినిపించారు. ఆదిత్యకళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి చదువు పూర్తిచేసుకొని డిగ్రీ పట్టాతో పాటు మంచి కంపెనీలో ఉద్యోగం సంపాదించి కళాశాల నుండి నేరుగా కంపెనీ ఆఫీస్ లోకే అడుగుపెట్టాలని దృఢ సంకల్పనతో కృషి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి 100%ఉద్యోగాలు అందించివిద్యార్థి తల్లితండ్రులు ఆదిత్యపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొన్నామని తెలిపారు. అత్యధికంగా 5 లక్షల వార్షిక ఆదాయంతోఉద్యోగాలు పొందారని సుమారు 30కంపెనీలలో తమ విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు.ముఖ్య అతిథిదులు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే ప్రతీ తల్లి తండ్రి ఆలోచన అని అయితే తమ విద్యార్థులను అత్యున్నత విద్యాప్రమాణాలు,క్రమశిక్షణ గల ఆదిత్య విద్యాసంస్థలలో జాయిన్ చేయడమే గొప్ప నిర్ణయమని ముందుగా తల్లితండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నామని,ప్రతీ ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నిరంతర కృషి పట్టుదల,సాధించాలనే తపన నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పరుచుకొని దాని సాధనకి అవిరళ కృషి చేయాలని విజయానికి అడ్డదారులు ఉండవని కృషి పట్టుదలలే మార్గాలని అన్నారు.విలువలతో కూడిన జీవితం గడపాలని మనం చేసే పనిపట్ల గౌరవభావం కలిగి ఉండాలని,ముందుగా చిన్నదైనా పెద్దదైనా మనం చేసే కంపెనీలో కనీసం 3సంవత్సరాలు పనిచేయాలని ఎక్కువ జీతం కోసమో మరేదో కారణం చేతనో 3,లేదా 6 నెలలకు ఉద్యోగాలు మారే పద్ధతి సరైనది కాదని, టీమ్ వర్క్ ముఖ్యమని అందరితో స్నేహభావంతో మెలుగుతూ విజయపథాన పయనించాలని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.విశాలాక్షి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితలు పాల్గొన్నారు.



# కుటుంబ సమేతంగా చూడతగ్గ చిత్రం

## దుర్మార్గుడు చిత్రం యూనిట్ సందడి



కాకినాడ: దుర్మార్గుడు చిత్రం కుటుంబసమేతంగా చూడతగ్గ చిత్రమని చితంర హీరో విజయకృష్ణ అన్నారు.దుర్మార్గుడు చిత్ర యూనిట్ పద్మప్రియ థియేటర్‌నే చిత్ర యూనిట్ సందర్శించి సందడి చేసింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం హీరో మట్లాడుతూ తాను కాకినాడలో పుట్టి పెరిగానని చిత్రం విజయం చేకూర్చిన ప్రేక్షకులకు అభినందనలు తెలిపారు. చిత్ర దర్శకులు సునిత్ జంపా మాట్లాడుతూ ఉప్పాడ గ్రామంలో చోటు చేసుకున్న యధార్ధగాధను ఆధారం చేసుకొని దుర్మార్గుడు సినిమా చిత్రీకరించామన్నారు.తెలుగు చిత్రంలో నటించడం తనకు ఎంతగానో ఇష్టమని తాను దుర్మార్గుడు చిత్రంలో నటించడం చాలా సంతోషంగా ఉందని హీరోయిన్ ఫిర్ధోస్ భాను అన్నారు. కో-ప్రొడ్యూసర్ కోరుమిల్లి బాల ప్రసాద్ మాట్లాడుతూ చిత్రం పేరు చూసి అందరు తప్పుగా భావిస్తారని కానీ చిత్రంలో ఉన్న కథాంశం ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా ఎదుర్కోవాలని తెలియజేసి చిత్రమే దుర్మార్గుడు చిత్రమన్నారు.ఈ చిత్రాన్నికి విజయం చేకూర్చిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్ మల్లిక్,ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్లకు కమల తీర్థం

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు భాజపాలో చేరారు. శనివారం శంషాబాద్‌లో జరిగిన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో భాజపా జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు షా నాదెండ్లతో పాటు పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అమిత్ షా సమక్షంలో భాజపాలో చేరిన వారిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎంపీ రామ్మోహన్‌రెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నిర్మాత బెల్లంకొండ రమేశ్, రామగుండం డిప్యూటీ మేయర్ ఎం సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం తెదేపా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, బుక్కా వేణుగోపాల్, సిద్ధా వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐఏఎస్ చంద్రవదన్, మాజీ ఎంపీ చాడా సురేశ్‌రెడ్డి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

నాదెండ్ల భాస్కర్‌రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు మాత్రమే ముఖ్యమంత్రిగా పనిచేశారు.



పర్యావరణ పరిరక్షణలో భాగంగా వనం మనం కార్యక్రమంలో విశాఖపట్నం ఏసీబీ ఆఫీసు చుట్టుపక్కల పరిసరాలలో శనివారం ఏసీబీ సిబ్బంది 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డి ఎస్ పి రంగరాజు, సిఐలు గఫుర్, అప్పారావు, మూర్తి, రమేష్, ఏసీబీ పిపి లు పాల్గొన్నారు.

# అక్రమార్కులను ఉపేక్షించవద్దు

**మహిళలపై నేరాలను నివారించడానికి వారధిగా సేవలందించాలి .. మహిళా పోలీసు వాలంటీర్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం**

**నేరసమీక్షపై రూరల్ ఎస్పీ బాబూజి సమీక్ష**



విశాఖ రూరల్ క్రైం: రూరల్ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు చేసిన నేరస్తులు ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని విశాఖ రూరల్ ఎస్పీ అట్టాడ బాబూజీ రూరల్ పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. శనివారం నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.పి., జిల్లాలో జరిగిన తీవ్ర నేరాల కేసులను సమీక్షించారు. అలాగే అనుమాస్పద మృతి కేసులలో సమగ్ర దర్యాప్తు చెయ్యాలని, గుర్తుపట్టలేని మృతదేహల విషయంలో ఖచ్చితంగా ప్రొసీజర్నను అనుసరించాలని అన్నారు. ( ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్ వర్కింగ్ సిస్టమ్) రాత్రి మరియు పగలు బీటుల యందు ఖచ్చితంగా ఉపయోగించే విధంగా దిగువ స్థాయి సిబ్బందికి సూచనలు చెయ్యాలని, అందువలన నేరస్తుల కదలికలను నియంత్రించడం సులువవుతుందని అన్నారు. రాష్ట్ర డి.జి.పి., వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్ ఫోర్స్ మెంట్ కేసులను నమోదు చేసి ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, కైనీ గుట్కా, జూదం, గుండాటలు, కోడి పందాలు మొదలైన వాటిని నడిపే వ్యక్తుల మరియు సంస్థలపై నిఘాను విస్తృతం చెయ్యాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమములో ప్రతి నెలవారీ సమీక్షలో జిల్లా ఎస్.పి., ఇచ్చే స్ఫూర్తి నగదు బహుమతిని ఏప్రిల్ మరియు మే నెలలకు గాను ఎల్.రామకృష్ణ, ఎస్.ఐ., చోడవరం మరియు జూన్ నెలకు గాను బి.చంద్రశేఖర్, ఎస్.ఐ., రావికమతం అందుకున్నారు. పేకాట, అక్రమ ఇసుక రవాణా, బెల్టు షాపులు మొదలగువాటి నియంత్రణకు కేసులు నమోదు చేసినందుకు గాను ఈ బహుమతిని అందుకున్నారు. ఈ మద్య జరిగిన చోడవరం, సబ్బవరం హత్య కేసులలో మరియు నర్సీపట్నం టౌన్లో ఇతర కేసులను సత్వరమే చేధించిన అధికారులు, సిబ్బంది మొత్తం 35 మందిని అభినంధించి నగదు పురస్కారాలను జిల్లా ఎస్.పి., అందించారు.

ఈ కార్యక్రమములో బి.ఉమామహేశ్వర్., అదనపు ఎస్.పి., క్రైమ్స్., - కె.ఆరీఫ్ హఫీజ్ ఐ.పి.ఎస్., ఎ.ఎస్.పి., నర్సీపట్నం - ఎస్.సతీష్ కుమార్ ఐ.పి.ఎస్, ఎ.ఎస్.పి., చింతపల్లి - సి.హెచ్.వివేకానంద., డి.ఎస్.పి., కమ్యూనిటీ పోలీసింగ్ -- కె.కుమారస్వామి., డి.ఎస్.పి, ఉమన్ పి.ఎస్ అనకాపల్లి - ఎ.వి.రమణ., డి.ఎస్.పి., సి.సి.ఎస్., అనకాపల్లి - అన్నెపు నరసింహమూర్తి, డి.ఎస్.పి, డి.ఎస్.బి - సి.హెచ్.ప్రసాద్., ఇన్స్ పెక్టర్ డి.సి.ఆర్.బి., ఇతర జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మహిళలపై నేరాలను నివారించడానికి వారధిగా సేవలందించాలి

మహిళా పోలీసు వాలంటీర్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పైలెట్ ప్రాజెక్టు క్రింద విశాఖపట్నం జిల్లా ఎంపిక

జిల్లాలో మహిళల భద్రత కోసం సేవాదృక్పధంతో పనిచేసేందుకు అసక్తి గల మహిళా పోలీసు వాలంటీర్ల నియామకానికి ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్.పి., పిలుపునిచ్చారు. ఈ మేరకు వారి నియామకానికి సంబంధించిన విధి విధానాలు తదితర వివరాలు వెల్లడిస్తూ ఈ ప్రకటన చేశారు.

మహిళలపై నేరాల నియంత్రణను ప్రతిష్టాత్మకంగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషిలో భాగంగా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాయి అన్నారు. విశాఖపట్నం జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మహిళలపై జరుగుచున్న గృహ హింస, వేధింపులు, కిడ్నాపులు, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, బాల్య వివాహలు, అక్రమ రవాణా తదితర నేరాల అడ్డుకట్టతో పాటు వాటిని ముందస్తుగా నిలువరించేందుకు మహిళ పోలీసు వాలంటీర్లను నియమించుకునేలా కేంద్ర హోమ్ శాఖ అదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు. .

జిల్లాలో 1000 మంది మహిళా పోలీసు వాలంటీర్ల నియామకం కోసం ఆసక్తి కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. 1. ఇంటర్ పూర్తి చేసి ఉండాలి. 2. 21 సంలు నిండిన మహిళలై ఉండాలి. 3. సామాజిక స్పృహ, సేవా దృక్పధం కలిగి ఉండాలి. 4. ఏ రాజకీయ పార్టీకి చెందని స్థానికులై ఉండాలి. ఈ సోమవారం తేది.08.07.2019 నుంచి 17.07.2019 వరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో స్థానిక అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జిల్లాలోని అన్ని లా అండ్ ఆర్డరు పోలీసు స్టేషన్లు, జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయాల్లో ధరఖాస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే పోలీసు సర్కిల్ కార్యాలయాలు, పంచాయితీ, మండల పరిషత్, తహసీల్దార్, ఐ.సి.డి.ఎస్., ప్రాజెక్టు డైరెక్టరు కార్యాలయాల నోటీసు బోర్డులలో విధి విధానాలు, తదితర వివరాలు ఉంచుతామన్నారు.

నియామకం తరువాత నిపుణులు ద్వారా తర్ఫీదు ఇప్పించి విధులకు పంపిస్తామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీ వార్డులు మొదలు మున్సిపల్ డివిజన్ల వరకు ఒక్కక్కరి చొప్పున పనిచేయవలసి ఉంటుందని అన్నారు.



## డ్యాన్సింగ్ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే

# డ్యాన్సింగ్ సూపర్‌స్టార్ సీజన్-4

- జాతీయ స్థాయి వెస్ట్రన్ డ్యాన్ పోటీల గ్రాండ్ ఫైనల్స్
- వీఐపీ రోడ్‌లో మంత్రీస్ హోటల్‌లో పోస్టర్ ఆవిష్కరణ



విశాఖ సిటీః విద్యార్థులలో దాగి ఉన్న డ్యాన్సింగ్ కళను వెలికి తీసేందుకే వారిమధ్య డ్యాన్సింగ్ పోటీలు నిర్వహించి తగిన ప్రోత్సాహాన్ని కల్పించేందుకు దశల వారీగా పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతోందన పేస్ క్రియేటర్స్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకుడు రంజన్ నాయక్ పేర్కొన్నారు. శనివారం పేస్ క్రియేటర్స్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈవెంట్ హౌస్ సహకారంతో ఈ నెల 28వ తేదీన గురజాడ కళాక్షేత్రంలో డ్యాన్సింగ్ సూపర్‌స్టార్ సీజన్-4 జాతీయ స్థాయి వెస్ట్రన్ డ్యాన్స్ పోటీల గ్రాండ్ ఫైనల్స్ జరుపుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను వీఐపీ రోడ్‌లో మంత్రీస్ హోటల్లో ఆవిష్కరించారు. ఓమ్నీ ఆర్కే సీఈఓ డాక్టర్ శ్రీనివాస్, రమణ, ప్రముఖ దంత వైద్య నిపుణుడు సాయి చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా పేస్ క్రియేటర్స్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకుడు రంజన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో టాలెంట్‌ను వెలికి తీసే విధానంలో భాగంగా గత మూడేళ్లుగా డ్యాన్సింగ్ సూపర్ స్టార్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా దేశంలో 20 ప్రధాన పట్టణాలలో ఆడిషన్స్ నిర్వహించగా దాదాపు 2 వేల మంది యువత పాల్గొన్నారని తెలిపారు. వీటిలో 30 మందిని ఫైనల్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు గురజాడ కళాక్షేత్రంలో జరిగే ఫైనల్ పోటీలో అద్భుతమైన డాన్సలతో అలరించనున్నట్లు తెలియజేశారు. ఫైనల్ పోటీలకు జడ్జిలుగా బాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ సరోజ్‌ఖాన్, టాలీవుడ్ కొరియోగ్రాఫర్ యశ్వంత్ మాస్టర్, కొరియాగ్రాఫర్లు సొనాలి బదూరియా, దీపక్ రాజ్‌పుత్ జడ్జిలుగా వ్యవహరిస్తారన్నారు. సోలో, గ్రూప్, డ్యూయట్ విభాగాలలో జరగనున్న ఫైనల్స్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 50 వేలు, ద్వితీయ బహుమతిగా 25 వేలు, తృతీయ బహుమతిగా 10 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాల్లాబెల్లా స్కూల్ శుభదలాయ్, పేరం గ్రూప్ కిషోర్, హనీ గ్రూపు అబ్బులు రెడ్డి, రౌండ్ టేబుల్ నవీన్, ఈవెంట్ మేనేజర్ రవి శంకర్ పాల్గొన్నారు.

# ఏయూ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య బైరాగి రెడ్డి



ఆంధ్ర విశ్వవిద్యాలయంః ఏయూ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య బైరాగి రెడ్డి చార్జ్ తీసుకున్న సందర్భంగా... ఏపీ స్టూడెంట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు గౌడ్ యాత బీసీ నాయకుడు పితాని ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం . విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు చేయాలని, ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్న సమస్యలు పూర్తిగా పరిష్కరించాలని కోరడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి విగ్రహం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి నెలకొల్పబడింది అని ఆ విగ్రహం పాడవుతోంది కావున కాంస్య విగ్రహంగా వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, గత యాజమాన్యాలు పట్టించుకోలేదని.. బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అభ్యున్నతి కోసం వైయస్సార్ కాంస్య విగ్రహాన్ని తక్షణమే ఏయూలో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# ఏ రంగంలో అయినా జానీ సక్సెస్

**జానీ జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు .. పలు సేవా కార్యక్రమాలు**



అనకాపల్లిః ఏ వ్యక్తి అయినా సరే ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో రాణించడం గురించి వింటూ ఉంటాం. కానీ ఒక వ్యక్తి ఏకకాలంలో విభిన్న రంగాల్లో రాణించడం అంటే మాటలు కాదు. కానీ అది సుసాధ్యం చేసిన వ్యక్తి మందపాటి జానకి రామరాజు. రాజకీయం, వ్యాపారం, సేవా రంగం, ఇలా ఏ రంగాన్ని ఎంచుకున్నా ఆ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడి స ృష్టించుకుని ముందుకు దూసుకుపోవడం జానీ విధానం. గత 30 సంవత్సరాల నుంచి ఆయన అలాగే విజయ పథంలో ముందుకు సాగడం అభినందనీయం. అది 1986వ సంవత్సరం. తొలిసారిగా జానీ అనే పేరు విద్యార్థిలోకంలో మార్మోగిన సందర్భం అది.ఏఎంఏఎల్ కళాశాలలో కాంగ్రెస్ అనుబంధ ఎన్ఎస్‌యుఐ విభాగం అధ్యక్షునిగా అతను పనిచేస్తున్న రోజులవి. ఆ సమయంలోనేకళాశాల విద్యార్థి సంఘం ఎన్నికల్లో జానీ చురుకైన పాత్ర పోషించి అధ్యక్ష కార్యదర్శులను గెలిపించి ఆయనలోని నాయకత్వ లక్షణాలను అప్పట్లోనే నిరూపించుకున్నారు. విద్యార్థి రాజకీయాలతో మొదలైన ఆయన ప్రస్థానంనేటికీ 30 ఏళ్లకు పైబడి కొనసాగుతోంది. విద్యార్థి జీవితం అనంతరం ఆయనకాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలి దశలోనే ఆయన నిబద్ధత గల వ్యక్తిగా పార్టీపెద్దల ముందు ముద్రవేసుకున్నారు.వినయం,విధేయత, చెరుగని చిరునవ్వుతోరాజకీయాల్లో వడివడిగా అడుగులు వేయగలిగారు. ఆ క్రమంలోనే 1988-92మధ్య కాలంలో అనకాపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసారు.తదనంతర కాలంలో పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా సేవలందించారు.

కష్టకాలంలో కూడా ఏ రోజు ఆయన కాంగ్రెస్ పార్టీని వీడ లేదు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం నెలకొన్న రాజకీయ పరిస్థితులు నేపథ్యంలోజానీ రామకృష్ణతో పాటుగా వైసిపిలో చేరారు. కాగా ఇక్కడ విశేషం ఏమిటంటేకొణతాల వైసిపిని వీడినా జానీ మాత్రం వైసిపిలోనే కొనసాగారు. ఉడ్ పేటలో గల తన సొంత కార్యాలయాన్ని పార్టీ కార్యాలయంగా మార్చి అక్కడ నుంచే పార్టీ కార్యక్రమాలు చేపట్టేవారు. 2014 సార్వత్రిక ఎన్నికల వరకూ వైసిపి పట్టణ కన్వీనర్‌గా ఉన్న జానీ తదనంతర కాలంలో వైసిపి ముఖ్య నేతలు విజయసాయిరెడ్డి, గుడివాడ అమర్‌నాథ్‌ల ప్రోత్సాహంతో వైసిపి పట్టణ శాఖ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఆ పదవిలోనే కొనసాగుతున్నారు. వైసిపి ఆవిర్భావం నుండి తొమ్మిదేళ్లుగా ఆయన పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రజా పోరాటాలు చేసారు. అరెస్ట్ అయ్యారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసారు. అనకాపల్లిలోవైసిపి బలోపేతానికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయం. కాగా ఇటీవల 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, ఎంపి భీశెట్టిసత్యవతిల విజయానికి ఆయన విశేషమైన కృషి చేసారు.

### జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు

పట్టణంలోని ఉడ్‌పేటలో ఆదివారం జానీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆయన అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు భారీ కేక్ కటింగ్ , పేదలకు పలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సన్నాహాలు చురుగ్గా సాగుతున్నాయి.వివాద రహితుడిగా, సౌమ్యుడిగా పేరు గాంచిన జానీ ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్ల జరుపుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.




VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com